File Copy
Dept. of Information and Public Relations, H.E.H. the Nizam's Government

స్థాపితము 1926 రిజిస్టర్ నెం.జి.ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 * సంచిక 174 * * హైదరాబాద్ బుధవారం 4-7-1962 * * 4 పేజీలు 7 నయాపైసలు

డా॥ ప్రసాద్‌కు బహూకరించిన బహుమతులు
పాట్నా వస్తు ప్రదర్శనశాలకు విరాళం

పాట్నా, జూలై 8

భారతాధ్యక్షులుగా పదవీవిరమణ చేయునపుడు డా॥ రాజేంద్ర ప్రసాదుకు బహూకరించిన బహుమానాలను పాట్నా వస్తు ప్రదర్శనశాలకు విరాళమిచ్చారు. డా॥ ప్రసాద్ హైదరాబాదునుండి తిరిగి వచ్చిన తర్వాత ప్రత్యేకోత్సవములో బహుమతులను వస్తు ప్రదర్శనశాలకు అందజేస్తారు.

విద్యాసాగర్ ట్యుటోరియల్ కాలేజి
బరోడా బ్యాంక్ బిల్డింగ్, ట్రూప్‌బజార్ హైదరాబాదు.

హెచ్. యస్. సి, బి. యు. సి. ఆంధ్ర మెట్రిక్, మధ్యభారత్ ఇంటర్, బి. ఏ. (ఉర్దూ, భాగల్‌పూర్) ఎం. ఏ. ఎల్.ఎల్.బి. మొదలగు అన్ని క్లాసులు యిప్పుడే ప్రారంభమయినవి.
తక్కువ జీతము — ఉత్తమ కోచింగు
స్నేహితులందరితో కలిసి వెంటనే చేరవలయును.
(Taj Publico)

ఏడేండ్ల రక్తపాతం తర్వాత అల్జీరియాకు స్వాతంత్ర్య ప్రాప్తి

132 సంవత్సరాల ఫ్రెంచి వలస పాలననుండి విముక్తి

అల్జీరియా స్వాతంత్ర్యానికి ప్రధాని నెహ్రూ ప్రెసిడెంటు కెన్నెడీ హర్షం

పారిస్, జూలై 8

అల్జీరియాకు స్వాతంత్ర్య ప్రదానంచేస్తూ ఫ్రెంచి అధ్యక్షుడు డీగాల్ సంతకము చేసిన ప్రకటన పాఠాన్ని ఫ్రెంచి ప్రభుత్వము ధృవీకరించడముతో నేడు అల్జీరియా స్వతంత్ర రాజ్యంగా అవతరించింది.

గత ఆదివారం అల్జీరియాలో జరిగిన రెఫరండంలో పాల్గొన్న దాదాపు అరున్నర మిలియన్ల ఓటర్లలో 60 లక్షల మంది అల్జీరియా స్వాతంత్ర్యానికి అనుకూలముగా ఓటుచేసిన విమ్మట ఈ అధికార ప్రకటన జరిగింది. ఫ్రెంచి మంత్రివర్గము పదిహేను దినములాటుట సమావేశమై అల్జీరియాకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వడాన్ని ధ్రువీకరించింది.

మధ్యధరా సముద్రములో తమ ఓడలపై దాడిచేసే సముద్రపు దొంగలను శిక్షించడానికి దాదాపు 132 సంవత్సరాల క్రితము అల్జీరియా ప్రాంతములో ఫ్రెంచి సైన్యము దిగింది. అప్పటి నుండి అల్జీరియా స్వాతంత్ర్యాన్ని పొందింది. అల్జీరియా జాతీయ వాయకులు దాదాపు ఏడు సంవత్సరాలు ఫ్రెంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు నడిపారు. అల్జీరియా ఈ కాలములో ఎంతో కష్ట నష్టాలకు లోనైంది. వెత్తుచూపులు ప్రవహించాయి.

అల్జీరియా తాత్కాలిక అధ్యక్షుని ప్రకటన

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ అధ్యక్షుడు అబ్దుర్ రహమాన్ ఫారెస్ నేడు ఒక ప్రకటనలో ఇరియన్ ఒప్పందములో ఆమోదింపబడిన విధానాలకే తమ ప్రభుత్వము అనుసరించగలదని పృష్టము చేశారు. అల్జీరియా ప్రభుత్వము, ప్రజలు ఇరియన్ ఒప్పందాన్ని ధ్రువీకరించగలరని తెలిపారు. ఎన్నో త్యాగాలను చేసి అవరోధాలు గడిచి పాంచుకున్న స్వాతంత్ర్యాన్ని అల్జీరియన్లు పరిరక్షించు కోగలరని ప్రకటించారు వీరు.

అధికారాల అప్పగింత

ఫ్రాన్సు నేడు లాంఛన ప్రాయముగా అల్జీరియా రాజ్య తాత్కాలిక ప్రభుత్వానికి అల్జీరియాలోని తన అధికారాన్ని అప్పగించింది. అల్జీరియాలోని ఫ్రెంచి హైకమీషనర్ అల్జీరియా ప్రభుత్వ అధ్యక్షుడు అబ్దుర్ రహమాన్ ఫారెస్‌కు అధికారాల అప్పగించాడు. అల్జీరియా రెఫరండం ఫలితాలు వెల్లడి చేయబడగానే ఫ్రెంచి హైకమీషనర్ క్రిస్టియన్ పోచెట్ అధికారాల అప్పగించాడు అల్జీరియాలో రిజిస్టరయిన మొత్తము ఓటర్ల సంఖ్య 6451928. వీరిలో 5925882 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కెన్నెడీ సంతోష ప్రకటన

ప్రసిడెంటు కెన్నెడీ వైట్ హౌస్ నుండి ప్రత్యేక ప్రకటన చేస్తూ అల్జీరియాకు స్వాతంత్ర్యం లభించడముపై తమ సంతోషాన్ని వ్యక్తముచేశారని వాషింగ్‌టన్‌నుండి అందిన వార్త తెలుపుతున్నది-

ట్యూనిషియా పరిగణన

అల్జీరియా స్వాతంత్ర్యాన్ని ట్యూనిషియా నేడు లాంఛనముగా గుర్తించింది-

అల్జీరియా జాతీయ విముక్త సైన్యము నేటి ఉదయము ఒరాన్‌లో పాక్షికముగా ప్రవేశించింది- ఈ సైన్యప్రవేశాన్ని అతమంది ముస్లిం జనం తిలకించారు-

అల్జీరియాకు స్వాతంత్ర్యము ప్రకటింపబడుతుతో ట్యూనిస్ నుండి విమానములో అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని యూసుఫ్ బెన్ ఖీదా వచ్చాడు. ఈతనితోపాటు ఇదే విమానములో ఇతర మంత్రులుగూడా వచ్చారు.

ప్రధాని నెహ్రూ అల్జీరియా స్వాతంత్ర్యాన్ని పొందడముపై తమ హర్షాన్ని ప్రకటించారు.

2 వ ప్రణాళికలో చేర్చిన పథకానికి 3వ ప్రణాళికలో సున్న

హైదరాబాదు, జూలై 8

విశాఖపట్నంజిల్లా గజపతినగరము నదీపాన చంపావతినదిపై 8 లక్షల వ్యయముతో ఒక వంతెనను నిర్మించు పథకము రెండవ ప్రణాళికలో చేర్పబడినా యింతవరకు చేపట్టబడకుండుట ఆటుంచి మూడవప్రణాళికలో చేర్పలేదని, అందుకు కారణము స్థల నిర్ణయము, యితర సాంకేతిక వివరాల పేరరణ జరుగకుండుటేనని మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడు శాసనసభలో తెలిపారు.

జాతీయరహదారిపై మన్నందున భారతప్రభుత్వము వంతెన నిర్మాణాని కంగీకరించి రెండవ ప్రణాళికలో చేర్పిందట. దాని సాంకేతిక వివరాలు తయారుకానందున, స్థల నిర్ణయము జరుగనందువ మూడవ ప్రణాళికనుండి తొలగించారట.

బాజిల్ నూతన ప్రధాని నియామకానికి కాంగ్రెస్ ఆమోదం

రియోడిజనేరో, జూలై 8

బ్రాజిల్ నూతన ప్రధానిగా పెడ్రో ఆరోమోరా ఆండ్రాడే నియామకాన్ని కాంగ్రెసు 222-51 ఓట్లతో అంగీకరించింది.

పెడ్రో ఆండ్రాడే (47) సెనేట్ అధ్యక్షుడు, మెజార్టీ పార్టీ సోషియల్ డెమోక్రాట్ పార్టీ సభ్యుడు.

జిప్సంనుంచి గంధకం తయారి

జాతీయ రసాయన పరిశోధనాలయం కృషి

న్యూఢిల్లీ, జూలై 8

జిప్సం, మలాల నుంచి గంధకం తయారుచేసే పద్ధతిని పూనాలోని జాతీయ రసాయన పరిశోధనాలయం రూపొందించింది. ఈ పద్ధతి వివరాలు శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన పత్రిక 1962 మే నెల సంచికలో వ్యాసరూపంలో ప్రకటించబడ్డాయి.

మనదేశంలో జిప్సం పుష్కలంగా లభిస్తుంది. స్థూలముగా యీ పద్ధతి వివరాలివి:- మలాలలోఉండే సూక్ష్మ క్రిములద్వారా జిప్సంనుంచి హైడ్రోజన్ సల్ఫైడ్ తయారు చేసి, అది హైడ్రోజన్‌సల్ఫైడ్ నుంచి రసాయన ప్రక్రియల ద్వారా గంధకాన్ని లేదా గంధకిశామ్లాన్ని తయారు చేయడం.

అయితే, పైరైటిస్ నుంచి గంధకం ఉత్పత్తి చేయడానికయ్యే ఖర్చుకన్న, యీపద్ధతివల్ల గంధకం ఉత్పత్తి చేయడానికి హెచ్చు ఖర్చుఅవుతుంది. కాని, అవసర సమయాలలో యీపద్ధతిని కూడా మనం వాడుక చేయవలసి రావచ్చు. పైగా మనకు అవసరమైన గంధకాన్నంతనూ విదేశాలనుంచే దిగుమతి చేసుకుంటున్నాం. వీరోలులోని అంజాల్ పైరైటిస్ గనులనుంచి ఉత్పత్తి ప్రారంభమయ్యేవరకూ, భారతదేశం గంధకాన్ని దిగుమతి చేసుకోవలసివుంటుంది.

కొల్హాపూర్‌లో సంపూర్ణ హర్తాళం

కొల్హాపూరు, జూలై 8

కొల్హాపూరు మహారాజు మహాజీ గతనెల 28న బెంగుళూరులో యువరాజు దిలీప్ సింహాజీ (నాగ్పూరు)ని దత్త పుత్రునిగా స్వీకరించినందుకు నిరసనగా పద్మారాజ్ సహాయ కమిటీ పిలుపుపై నేడు కొల్హాపూరులో సంపూర్ణ హర్తాళ్ జరిగింది-

దుకాణాలు, టోకు విపణులు, విద్యాసంస్థలు, సినిమాలు, స్థానిక వార్తా పత్రికలు అన్నీ నేడు మూసివేయబడ్డాయి-

రాజకుమారి పద్మారాజ్ కుమారుని కొల్హాపూర్ గాదికి వారసునిగా దత్తత స్వీకరించాలని కమిటీ కోరింది-

ఇంతవరకు 82 గురు అరెస్టయ్యారు- 144 సెక్షన్ జూలై 5 వరకు పొడిగింపబడింది- సభలు, సమావేశాలు, ఆయుధాలు ధరించుట జూలై 6 వరకు నిషేధింపబడినది పెక్కుపైగా నేటుక్రవాలైనను, దుకాణాలపైనను నల్లజండాలు ఎగురవేయబడ్డాయి. పెక్కు ప్రముఖ ప్రాంతాలలో పోలీసుబందోబస్తు కట్టుదిట్టంగా యుంచబడింది-

రాజమండ్రి జైలు ఖైదీల నిరాహార దీక్షపై విచారణ

హైదరాబాదు, జూలై 8

రాజమండ్రి జైలులో ఖైదీలు గత నవంబరు 20, 22, 24 తేదీలలోను 1962 మార్చి మొదటి వారములోను నిరాహారదీక్షను వహించుటపై విచారణ జరుగుచున్నదని, విచారణ పూర్తి కాగానే యీ విషయమై సభలో వివరంగా ప్రకటన జరుగుతుందని న్యాయ మంత్రి శ్రీ పి-వి- నరసింహారావు నేడు శాసన సభలో చెప్పారు.

తమిళ పాఠాలు

ఆకాశవాణి కేంద్రంనుంచి ప్రసారం

న్యూఢిల్లీ, జూలై 8

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రము యీ నెల 4వ తేదీ బుధవారంనుంచి తమిళ పాఠాల ప్రసార కార్యక్రమాన్ని ప్రారంభిస్తుంది. బోధనాభాష హిందీ. పదిహేను రోజుల కొకసారి బుధవారాలలో ఉదయము 7గం. 45 ని. లకు ఢిల్లీ "ఏ" మీటర్లపై యీ పాఠాలు ప్రసారమవుతాయి. ప్రతి పాఠములోనూ కొత్త కొత్త మాటలు ఉంటాయి.

ఈ కోర్సులో మొత్తము 26 పాఠాలుంటాయి. ఈ పాఠాలు విన్నవారికి తమిళ భాషలో దైనందిన వ్యవహారజ్ఞానము అలవడుతుంది. ఆకాశవాణి కార్యక్రమాల హిందీ పత్రిక "సారంగ్"లో కూడా ఈ పాఠాలను ప్రచురిస్తారు.

శాసనమండలిలో నూతనసభ్యుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జూలై 8

నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సమావేశంకాగానే 14 గురు నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు- ప్రమాణం స్వీకరించినవారి పేర్లు క్రిందనియబడినవి-

శ్రీయుతులు యం- నరసింగరావు జి- బ్రహ్మయ్య, సి- కేశవరెడ్డి, డి- గోవిందరాజులు, పి హెచ్- హనుమంతరెడ్డి, ఇ- లక్ష్మారెడ్డి, మాల కొండారెడ్డి, యం- అలీఖాన్, ఎన్ రామచంద్రయ్య, శంకర్ రావు. అహమదుల్లా ఖాదరి, జి- వెంకట శేషశాస్త్రి, యం- బి- గౌతం-

ఈనెల మొదటితేదీన హైదరాబాద్ నగరంలోని యాఖూత్‌పురా బస్తీలో కమ్యూనిటీ హాలుకు మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య శంకుస్థాపనచేశారు ఈ చిత్రంలో కార్మిక రవాణాశాఖల మంత్రి శ్రీ బి. వి గురుమూర్తిని గూడా చూడవచ్చును.

రాష్ట్ర ఎన్నికల్లో జరిగిన వివిధ నేరాలకు 142 కేసులు

పెట్టబడ్డాయని శాసనమండలిలో అబ్కారీ శాఖ మంత్రి వివరణ

హైదరాబాద్, జూలై 8

రాష్ట్రంలో జరిగిన మూడవ జనరల్ యెన్నికల సందర్భములో వివిధ నేరాలు చేసినవారిపై 142 ప్రాసిక్యూషను కేసులు పెట్టబడ్డాయని రాష్ట్ర అబ్కారీశాఖ మంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావు నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయములో చెప్పారు. శ్రీ డి. వి. సుబ్బారావు ప్రశ్నకు ఆయన యిచ్చిన జవాబులో జనరల్ యెన్నికల సమయములో శాంతిభద్రతలకు భంగంవాటిల్లకుండా కొన్ని నియోజక వర్గాలలో 144 వ సెక్షన్‌ను అమలుపర్చవలిందనిపోలీసు శాఖ పై అధికారులను కోరిందని, పోలింగు సమయములో మద్య నిషేధ చట్టం విధిగా పాటించబడిందన్నారు. యెన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగులు అక్రమతో క్యం కల్పించుకొని దుష్ప్రవర్తనతో వ్యవహరించారని 84 ఫిర్యాదులు పరీక్షుత్వానికి వచ్చాయని, వాటిలో 18 ప్రభుత్వ పరిశీలనలోవున్నాయని అబ్కారీశాఖ మంత్రి వివరించారు.

శ్రీ యుతులు శ్రీరామమూర్తి రామకృష్ణయ్య ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబు చెబుతూ 1932 - 62 విద్యా సంవత్సరములో రాష్ట్రప్రభుత్వం ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలలోని హైస్కూళ్ళలోను హయ్యర్ సెకండరీ స్కూళ్ళలోను సమగ్ర పాఠ్యావళిని ప్రవేశపెట్టబోవటం లేదన్నారు. ఈ సమగ్ర పాఠ్యావళి డ్రాఫ్టుకు తగినంత ప్రచారము కావలసిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

రాష్ట్రంలో స్వల్ప కాలిక బి.యిడి కోర్సు ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనపై నిపుణుల సంఘం చేసిన సిఫార్సులపై ప్రభుత్వమింకా నిర్ణయం తీసుకోలేదని అబ్కారీ శాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

కరీంనగర్ మల్టిపర్పస్ హైస్కూలులోని కొందరుఉపాధ్యాయులపై అదే స్కూలుకు చెందిన విద్యార్థులు గత మార్చి 22 వ తెయ్యి రేసుకొన్నారనరాని సంగతి వాస్తవమేనా అని శ్రీ వి. వి. రామనాథారి అడిగిన ప్రశ్నకు మంత్రి అవునని సమాధానం చెబుతూ యీ సంఘటన జరుగటానికి మూల కారణం చెప్పటం కష్టమన్నారు. టీచర్లలో కొంతమంది హెచ్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలలో వాచర్లుగా వెళ్ళి తమ కార్యకలాపాలను (విధులను) నిర్వహించుటకు మొదట భయపడ్డారన్నది వాస్తవమని తర్వాత విద్యాశాఖ ప్రాంతీయ డైరెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారితో క్యం కల్పించుకొనుటతో వారు పరీక్షలలో తమవిధులను నిర్వహించి సహకరించారని పరీక్షల సమయంలో టీచర్లకు రక్షణ యివ్వడానికై పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని పరీక్షలఅనంతరంనిందితులైన విద్యార్థులపై దండన చర్యలు తీసుకొనుటకై ప్రాంతీయ విద్యాశాఖ డైరెక్టర్ నిర్దేశించిన విచారణను జరిపారని హెచ్.ఎస్. సి పరీక్షలు శాంతియుతంగా ముగిశాయని ఆయన వివరించారు.

ఢిల్లీలో గతఏప్రిల్ 3 వ వారంలో జరిగిన అఖిల భారత సెకండరీ విద్యా కౌన్సిల్ సమావేశంలో చేసినసిఫార్సు శాసన మండలికి మంత్రి అందచేస్తూ వీటిలో చాలా సిఫార్సులు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని వీటిపై నిర్ణయం తీసుకోలేదన్నారు.

ప్రభుత్వ పాలనలో బంధుప్రీతి, పక్షపాతం

నానాటికి పెరుగుచున్నవని శాసనమండలిలో బడ్జెట్ చర్చనారంభిస్తూ మక్దూం నిశిత విమర్శ

హైదరాబాదు, జూలై 8

పరిపాలనలో నానాటికిబంధుప్రీతి, పక్షపాతము మితిమీరుచున్నదని నేడుశాసనమండలిలో ప్రతిపక్షనాయకుడు శ్రీమక్దూం మొహియొద్దీన్ ఆరోపించాడు.

ఈ సందర్భంగా 5 గురు అధికార్ల సీనియారిటీ లెక్కించకుండా ఒక మంత్రి అల్లుడికి ప్రమోషన్ యిచ్చిన ఉదంతాన్ని శ్రీమక్దూం ప్రస్తావించారు-

శ్రీ మక్దూం బడ్జెట్‌పై సాధారణ చర్చను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పరిశీలించేట్లు అయితే కొన్ని వందల కేసులనుఆయనదృష్టికి తేగలనన్నారు-

మద్యనిషేధం విషయంలో ప్రభుత్వం పట్టిపును వదలి వెంటనే రద్దు పరచాలని, కాంగ్రెస్ లోనే వత్తిడులు మద్యనిషేధాన్ని వ్యతిరేకిస్తున్నారని మద్యనిషేధాన్ని రద్దుపరచినచో ప్రభుత్వానికి సాలీనా రు-15కోట్లు ఆదనపు ఆదాయముంటుందని, అందువల్ల రైతులపై పన్నుభారాన్ని వేయాల్సిన అవసరముండదని ప్రతిపక్ష నాయకుడు అన్నాడు-

ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని విమర్శిస్తూ మొదటి రెండు ప్రణాళికలలో రెప్పకోదగ్గ గొప్ప పరిశ్రమలేవీ రాష్ట్రంలో నెలకొల్పబడలేదని, మూడవ ప్రణాళికలో కొంత ప్రారంభంమాత్రం జరిగిందని, ప్రభుత్వరంగానికి కేంద్రం 1260 కోట్లు కేటాయిస్తే మనరాష్ట్రానికి 15 కోట్లుమాత్రమే యుందని మక్దూం తెలిపాడు-

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిఅనతవకగానే యుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుండి అధిక మొత్తాలను ఋణరూపేణా తీసుకోబడుట జరిగిందని, బ్యాంకునుండి 3746కోట్లు ఋణం తీసుకొని ప్రతిసంవత్సరం 11 కోట్లు వడ్డీచెల్లించుటతప్ప అడబ్బుతో ఆదాయాభివృద్ధికి చేసినకృషి శూన్యమని కమ్యూనిస్టు వాయకుడు విమర్శించాడు.

ప్రభుత్వ పరిపాలనను విమర్శించునపుడు ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరువాత తెలంగాణ ఉద్యోగుల్లో అసంతృప్తి కలిగిందని, తెలంగాణా వుద్యోగులకన్నా ప్రమోషను విషయములో ఆంధ్రులకు ప్రాధాన్యత యీయబడుచున్నదని మక్దూం నిశితంగా విమర్శించారు-

హరూన్ ఖాన్ షేర్వాని మాట్లాడుచు ఉర్దూలోఉన్నతవిద్యకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెండేసి ఉచిత చేతవాలీయాలన్నారు-

శ్రీకుతువారెడ్డి పారిశ్రామికముగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలని కోరారు-

మహబూబాబాద్ తాలూకాలో దౌర్జన్య చర్యలు

హైదరాబాద్ జూలై 8

మహబూబాబాద్ తాలూకాలో శాంతియ కక్షలవలన కొన్ని గ్రామాలలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలను, పాలుమూతి వదులను హింసిస్తున్నారు. కమ్యూనిస్టులు, స్వతంత్రులు కలిసి వ్యవహరిస్తూ ఈ తాలూకాలో దౌర్జన్య చర్యలు రేకెత్తించి భయానక వాతావరణాన్ని సృష్టించినారు. తి. 28-6-62 తేదీన వల్లేళ్ళ గ్రామ సర్‌పంచ్ శ్రీ యర్రంరెడ్డి నర్సింహారెడ్డిగారిని మరియు పంచాయతీ సభ్యుడు మబ్బూరు అనువారిని తీవ్రంగా కొట్టారు. నర్సింహారెడ్డిగారి చేయి విరిగినది. తలపై తీవ్రమైన గాయమేర్పడినది మబ్బూరు శరీరమంతా దెబ్బలవలన గాయములేర్పడినవి. వీరిద్దరు ఎస్సారేనిమిత్తం ఎం. జి. ఎం.హాస్పిటల్ వరంగల్ కుపంపబడ్డారు

తి. 29-6-62 తేదీన ముల్గేపేడు గ్రామంలో రాజయ్య అను నతనిని గ్రామ హరిజనులు మూక ఉమ్మడిగా వెళ్ళి తీవ్రంగా కొట్టినారు. చేయి విరిగిఎస్సారే నిమిత్తం వరంగల్ కుపంపబడ్డాడు. తీరోలు గ్రామంలో యలమరెడ్డి పుల్లయ్య అను కాంగ్రెస్ కార్యకర్త ఇంటిపై కొందరు (గ్రామ హరిజనులు) దాడిజరిపినారు. పుల్లయ్య ఇంటి పెంకులు పూర్తిగా తీసివేసి నివాస యోగ్యం కాకుండాచేసినారు.

గత వారంలోనే తాళ్ళపంకిన గ్రామంలో దౌర్జన్యాలు జరిగినవి. ఈ దౌర్జన్య చర్యలు కమ్యూనిస్టులు మరియు స్వతంత్రుల ప్రేరేపణవలన జరుగుచున్నవనుటలో సందేహం లేదు. తి. 30-6-62 తేదీన జిల్లాలోని ఎం. ఎల్. ఏలు కొందరు ఈ దుండగాల విషయమై జిల్లా పోలీసు ఉద్యోగస్తులతో చర్చించి కఠినచర్యలు తీసికొనుటకు అభ్యర్థించారు.

ఖైదీల సంస్కరణే ప్రభుత్వ లక్ష్యం

జైళ్ళ శాఖ పద్దుల ప్రవేశపెడ్తూ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రకటన

హైదరాబాదు, జూలై 8

నేడు శాసనసభలో రు. 6174900 మేరకు జైళ్ళ శాఖ పద్దుల ప్రవేశపెడుతూ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నాగార్జున సాగర్ వద్ద ఆరుబయట జైలుస్థాపన ప్రతిపాదన కలదని ఈ స్కీము రు. 4.7ర లక్షల వ్యయముతో కూడుకున్నదని దీని క్రింద 75 నుండి వెయ్యిమంది ఖయిదీలకు నాగార్జునసాగర్ కాలువ నిర్మాణములో పనికల్పింపబడుతుందని తెలిపారు.

ఖయిదీలు కూలీక్రింద సంపాదించే మొత్తముతో సమానమైన డబ్బు జైలు న్యాయం నిర్వహణకు వాడబడుతుందని బహా ఈ స్కీము పై రు. లక్షవరకు నష్టము కలుగవచ్చునని జైళ్ళశాఖ మంత్రి అన్నారు.

జైళ్ళలో పెరుగుతున్న ఖయిదీల రద్దిని తగ్గించడానికి అనంతపురంజిల్లాలోని నిర్జరామపురములో వ్యవసాయ జైలు కాలనీ నిర్మింపబడుతుందని దీనిపై రు. 40 లక్షలు అవావృత్త వ్యయము రు-2 లక్షలు సాలీనా వ్యయము ఉంటుందని ఇందుకుగాను 770 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వము ఎన్నిక చేసిందని వీరు తెప్పారు. ఇంకా ఈ స్కీము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఖయిదీలలో జాధ్యతను వ్యయం ఆధారశాఖాన్ని పెంపొందించేందుకై జైళ్ళలో పంచాయతీ వ్యవస్థ ప్రవేశపెట్టబడిందని మరికొన్ని సంస్కరణలు గూడా చేపట్టబడినవని జైళ్ళ పంచాయతీ బోర్డులు జైళ్ళఅధికారులు నివేదించే ఖయిదీలపై గల చిన్నపాటి ఫిర్యాదుల విచారించగలవని శ్రీ నరసింహారావుగారు తెలిపారు-

జైళ్ళలో ప్రయిమరీ స్టాండర్డు వరకు విద్యను గరిపే ఏర్పాట్లు కలవు- దళితవారి కార్యక్రమముగా జైళ్ళలో ఉన్నత విద్యాభ్యాసవకు గూడా పాఠకర్యాలు కల్పించాలనే ప్రతిపాదన కలదు. జైళ్ళలో సాంస్కృతిక కార్యక్రమాలు గూడా వీలయినంతవరకు ఏర్పరచాలనే ఆలోచన కలదు-

జైళ్ళలో సంస్కరణల ప్రవేశపెట్టి ఖయిదీల ఇబ్బందుల తొలగించాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము పనిచేస్తున్నది- జైళ్ళ సంస్కరణాలయాలుగా పనిచేయాలని ఖయిదీల హీనముగా చూడటముగాని లేక ప్రభుత్వ అతిథిగా చూడటముగాని జరుగదు- ఖయిదీని శిక్షాకాలములో సంస్కరించి నిర్ణీతకాలము పూర్తిగానే తిరిగి సమాజములోకి వెళ్ళినప్పుడు వశ్యతతో గౌరవముగా బ్రతకగలిగేలా చేయడము సానుభూతితో ఆతనికి లాభదాయకముగా ఉండేలా సంస్కరించడము జరుగుతుంది- ఇదే జైళ్ల సంస్కరణ ఉద్దేశ్యము.

జైళ్ళలో నాటుసారా ఉత్పత్తి

హైదరాబాద్, జూలై 8

జైళ్ళశాఖ పద్దుపై నేడు శాసన సభలో జరిగిన చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యుడు లెంకా సత్యనారాయణ (సి డి ఎల్ ఎఫ్) ఆంధ్రప్రదేశ్‌లోని జైళ్ళలో నాటుసారా ఉత్పత్తి చేయబడుతున్నదని ఆరోపించాడు. ఈతను నాటుసారా ఉత్పత్తి పెద్దపెట్టున సాగుతున్నదని రాజమండ్రి జైలులో ఈ సారా తయారు చేయబడుతున్నదన్నారు

పరిశ్రమల బోర్డు ఎన్నికలు

జులై 16 న పోలింగ్

హైదరాబాద్, జూలై 8

పరిశ్రమలబోర్డు ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయుటకు యీనెల 6వ తేదీ ఆఖరు గడువుగా నిర్ణయించబడిందని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో ప్రకటించారు.

నామినేషన్ల ఉపసంహరణకు 12వ తేదీ గడువు దినముగా నిర్ణయించబడినదని, పోలింగు యీనెల 16 న జరుగుతుందని ఆయన పేర్కొన్నారు

కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్

ఆగస్టు 14నుండి హైదరాబాదులో సమావేశం

న్యూఢిల్లీ, జూలై 8

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ ఆగస్టు 5నుండి గాక ఆగస్టు 14 నుండి 20వరకు హైదరాబాదులో సమావేశమౌతుందని యిచట ప్రకటించబడింది. అంతకుముందు ఆగస్టు 8 నుండి 10 వరకు సెక్రటేరియట్, 11నుండి 13వరకు కేంద్ర ఎగ్జిక్యూటివ్ సమావేశాలు జరుగుతాయి.

మహబూబాబాద్ తాలూకాలో దౌర్జన్య చర్యలు

హైదరాబాద్ జూలై 8

మహబూబాబాద్ తాలూకాలో శాంతియ కక్షలవలన కొన్ని గ్రామాలలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలను, పాలుమూతి వదులను హింసిస్తున్నారు. కమ్యూనిస్టులు, స్వతంత్రులు కలిసి వ్యవహరిస్తూ ఈ తాలూకాలో దౌర్జన్య చర్యలు రేకెత్తించి భయానక వాతావరణాన్ని సృష్టించినారు. తి. 28-6-62 తేదీన వల్లేళ్ళ గ్రామ సర్‌పంచ్ శ్రీ యర్రంరెడ్డి నర్సింహారెడ్డిగారిని మరియు పంచాయతీ సభ్యుడు మబ్బూరు అనువారిని తీవ్రంగా కొట్టారు. నర్సింహారెడ్డిగారి చేయి విరిగినది. తలపై తీవ్రమైన గాయమేర్పడినది మబ్బూరు శరీరమంతా దెబ్బలవలన గాయములేర్పడినవి. వీరిద్దరు ఎస్సారేనిమిత్తం ఎం జి. ఎం.హాస్పిటల్ వరంగల్ కుపంపబడ్డారు

తి. 29-6-62 తేదీన ముల్గేపేడు గ్రామంలో రాజయ్య అను నతనిని గ్రామ హరిజనులు మూక ఉమ్మడిగా వెళ్ళి తీవ్రంగా కొట్టినారు. చేయి విరిగిఎస్సారే నిమిత్తం వరంగల్ కుపంపబడ్డాడు. తీరోలు గ్రామంలో యలమరెడ్డి పుల్లయ్య అను కాంగ్రెస్ కార్యకర్త ఇంటిపై కొందరు (గ్రామ హరిజనులు) దాడిజరిపినారు. పుల్లయ్య ఇంటి పెంకులు పూర్తిగా తీసివేసి నివాస యోగ్యం కాకుండాచేసినారు.

గత వారంలోనే తాళ్ళపంకిన గ్రామంలో దౌర్జన్యాలు జరిగినవి. ఈ దౌర్జన్య చర్యలు కమ్యూనిస్టులు మరియు స్వతంత్రుల ప్రేరేపణవలన జరుగుచున్నవనుటలో సందేహం లేదు. తి. 30-6-62 తేదీన జిల్లాలోని ఎం. ఎల్. ఏలు కొందరు ఈ దుండగాల విషయమై జిల్లా పోలీసు ఉద్యోగస్తులతో చర్చించి కఠినచర్యలు తీసికొనుటకు అభ్యర్థించారు.

మహబూబాబాద్ మునిసిపాల్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులకు పి. ఎస్. పి. అభ్యర్థుల ఎన్నిక

రాజ్‌కోట్, జూలై 8

భావనగర్ జిల్లా మహువా మునిసిపాల్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులకు శ్రీయుతులు ఇబ్రాహింభాయ్ కలానియా, దోబార్ భాయ్ భావనద యెన్నికయ్యారు- వీరిద్దరు ప్రజాసోషలిస్టు పార్టీవారే.

మహువా మునిసిపాల్టీ 1949నుండి ప్రజా సోషలిస్టుల చేతిలోనే వుంది. గత మాసం జరిగిన యెన్నికల్లో వున్న 19 స్థానాలకు పి. ఎస్. పి. అభ్యర్థులే యెన్నికయ్యారు.

హోకా వ్యవహారాలపై ప్రజాళికల మంత్రితో చర్చ

తెలంగాణా నిపాళాన మార్కెటింగ్ సొసైటీలు, టాకాల సభ్యులతో

హైదరాబాదు, జులై 8

తెలంగాణా ప్రాంతానికి చెందిన కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు, టాకాలకు తెలిసిన పరిస్థితులు ప్రజాళికలు సంబంధిత శాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి తెలియజేశారు. సంబంధిత రాష్ట్రం కలుసుకున్నారు. సంబంధిత శాఖ విభాగం రాష్ట్రంలో అమలు పరచిన తర్వాత పెర్టిలైజర్లు, ఎరువులు వంటివి విషయంలో వ్యవహారమార్కెటింగ్ సంస్థలు యెదుర్కొంటున్న యిబ్బందులను, సమస్యలను వారు ఆయనకు వివరించారు.

ఈ రాయలసీమ వర్గానికి హైదరాబాదు సెంట్రల్ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మాధవరావు అధ్యక్షత వహించారు. రాయలసీమ వర్గంలో తెలంగాణా జిల్లాలకు చెందిన కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు టాకాలకు చెందిన ప్రతినిధులు కలరు.

ఈ ప్రతినిధివర్గం రాష్ట్రమంత్రి డా॥ చెన్నారెడ్డితో హోకా వ్యవహారాలను గురించి చర్చలు జరిపింది. మంత్రి డా॥ చెన్నారెడ్డి తనను కలసిన ప్రతినిధులు తెలిపిన అంశాలను సావధానముగా విని వాటిని సానుభూతితో పరిశీలించి వ్యాయంచేకూర్చుటకు కృషిచేయగలమని చెప్పారని తెలుస్తున్నది.

భూమిశిస్తు పెంచింపు బిల్లుకు ప్రజాభిప్రాయం

సేకరించాలని ఇందుర్తి సభలో సూచన

ఇందుర్తి, జులై 8

యువకమండలి ఆధ్వర్యమున ఇందుర్తిలో గత నెల 6వ తేది సాయంత్రం బహిరంగసభ జరిగినది. దీనికి అరువందల మంది రైతులు హాజరైనారు

స్థానిక యువక మండలి, సుల్తానాబాదు సమితి స్థాయి యువక మండలి అధ్యక్షులైన శ్రీ యం. మనోహరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ఈ సమావేశము భూమిశిస్తు పెంచింపుపై నిరసన తెలియ జేయడానికై ఉద్దేశించబడినది. ఈ సమావేశములో పి. రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ పెంచింపు జీవప్రజాసీకముపై ఎక్కువ భారాన్ని వేయగలదు- ఇదివరకే పన్నులు ఎక్కువైనాయి- పన్నులు పెంచింపన్నవుడల్లా సామాన్య ప్రజానీకముపై ఎక్కువ భారం పడటం అక్రమమని యీ బిల్లు అమల్లోకివస్తే ప్రజా వ్యవహారాన్ని పూర్తిగా కోల్పోతుందన్నారు. యం. లక్ష్మారెడ్డి (వర్సంగ్), పి. రాజిరెడ్డి, పి. గోపాల్ రెడ్డి, పి. పురుషోత్తంరెడ్డి, డి. జగన్నాథాచారి మొదలగువారు ప్రసంగించారు.

శ్రీ యం. మనోహరరెడ్డి తమ అధ్యక్షోపన్యాసములో ఇలాంటిదన్నారు. ఈ బిల్లును సెలక్టు కమిటికి సమర్పించి వంతమాత్రాన సరిపోదని దీనిని ప్రజాభిప్రాయానికి పెట్టాలని సూచించారు. ప్రభుత్వము దుకాణాలను తగ్గించుకోవాలని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రము కేటాయింపులు చేసినతో కొంత పన్నుల భారం తగ్గియుండేదన్నారు. ఇతర రాష్ట్రాలలో ఇతర దేశాలలో పన్నులు ఇంతకన్నా హెచ్చుగా ఉన్నాయి కనుక మన రాష్ట్రములో పన్ను హెచ్చించడం సమంజసమే అనడము అన్యాయమని ఇతర రాష్ట్రాలలో పన్నులను మాత్రమే పోల్చిచూడకూడదని, ప్రజల జీవనస్థాయి, పరిశ్రమలు, ప్రాజెక్టులు, విద్యాలయాలు, రైల్వేలు మొదలగునవి కూడా పోల్చి చూడాలని పన్నులను ఇతర దేశ, రాష్ట్రముల స్థాయికి తేదలచినట్లైతే ప్రజల జీవనస్థాయి, ఇతర సౌకర్యాలను కూడా వాటితో సమాన స్థాయికి తీసుకొని రావలసి వుంటుందన్నారాయన.

బిల్లువట్ల నిరసన తెలియజేసి తీర్మానము పరిశీలనకు సభలో ఆమోదించబడినది.

విజయవాడలో ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

విజయవాడ, జులై 8

వల్లిమ తెలంగాణా ఉద్యమం మేధావి డా॥ రాయ్ మృతికి సానుభూతి సూచకముగా ఇక్కడఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు నిన్న మూసివేయబడినవి. ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాలు సగంవరకు దించబడినవి.

అన్ని విద్యాసంస్థలు మూసివేయబడినవి.

కుక్కర్ కుం. అపార్ట్ మెంట్ విడియు ఉ 9.4 వస్తువు ఉ 2-82 మ 2 4-81 మధ్య (శాలివాహన శకము: 18-4-1884 4-7-1962 బుధవారము

"సవిధముకాంత సైన్యం దా విహరణ మునకు దెచ్చుటం దా ర్పం డు తనయిం దా విష్టము భాగ్యావహ మగు వాక్టికిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

4 జులై 1962

బుధవారము

నగర వీధులలో ప్రమాదాలు

పత్రికలలో ప్రకటితమైన వార్తలు

కొన్ని నగరవీధులలో జరుగుచున్న ప్రమాదాలను వివరించుచున్నవి. ఈ ప్రమాదాల ఫలితముగా ప్రాణనష్టము గూడ జరుగుట విచారకరమైన సంగతి. రోడ్లమీద గుంటలు తవ్వినందువలన వాహనాలు, మనుష్యులు చీకటిలోనే గాక వెలుతురులో గూడ ప్రమాదాల నెదుర్కొనవలసి వచ్చుచున్నది. మరికొన్ని ప్రదేశాలలో కొద్దిగా వాన పడినచో యీ గుంటలలో నీరునిండి అనేక యిబ్బందులను కలిగించుచున్నవి. ఉదాహరణార్థము ఆగాపూరాలోని ఒక రోడ్డును మునిసిపాలిటీవారు పూర్తిగా త్రవ్వివేసినందువలన అక్కడ నివసించువారికి చాల యిబ్బందులు కలుగుచున్నది. ఇప్పటికి రెండు నెలలు గడచి పోయినప్పటికిని యీ రోడ్డును బాగుచేయుట జరుగలేదని వార్తలు తెలుపుచున్నవి. అంతేకాదు; ఈ రోడ్డు మరమ్మత్తులోనున్నదను సూచన గూడా చేయబడలేదని తెలియుచున్నది. ఇదేవిధముగా ప్రకాశ్ టాకీస్ సమీపమున కొత్త రోడ్ రెండు అడుగుల లోతు వరకు త్రవ్వినట్లు తెలియుచున్నది. ఇంతలోతుగా యీరోడ్డు త్రవ్వబడినట్లు తెలియనందున కొన్ని రిక్షాలు అందులోని ప్రయాణికులతో బాటు బోర్లపడి గాయాలకు గురియైనట్లు తెలియుచున్నది. నగరములో యిటువంటి ప్రదేశాలు అక్కడక్కడ నున్నవి. సిమెంటురోడ్లకుమధ్యన కొన్నితునకలు సిమెంటు వేయబడనందు వలన అనేక ప్రమాదాలకు కారణభూతములగుచున్నవి. అందుచేత వీనిని బాగుచేసి సరియైన స్థితిలో నుంచవలసిన బాధ్యత మునిసిపల్ కార్పొరేషన్ పైన కలదని చెప్పక తప్పదు.

విద్యుచ్ఛక్తి ప్రమాద ఫలితముగా జరిగిన మరణాల వార్తలు గూడ పత్రికలలో ప్రకటితమైనవి. ఆసిఫ్ కాపూల్ మీద మంగళి వృత్తి చేసికొను ఒక యువకుడు శాజాదు ఘాట్ లోని తన యింటికి వెళ్ళుదారిలో సుమారు రాత్రి తొమ్మిదిగంటల కాలమున ఒక ఎలక్ట్రిక్ స్తంభముదగ్గర చేరి విద్యుత్ అఘాతమునకు గురియై ప్రాణాలను కోల్పోయినవార్త యొకటి పత్రికలలో ప్రకటితమైనది. ఈ వార్త హృదయవిదారకముగా నున్నది. పక్షమలినముగా ఎల్ట్రిక్ స్తంభము విద్యుచ్ఛక్తి ప్రభావితమైనందున యీ సంఘటన జరిగినది. అందుచేత యికముందు యిటువంటి సంఘటనలు జరుగకుండునట్లుగా యెలక్ట్రిక్ స్తంభాలను, తీగెలను సరియైన స్థితిలో నుంచుటకు విద్యుచ్ఛక్తిశాఖ తగిన చర్యలను తీసికొనవలసి యుండును.

జనసమ్మర్దముగల రోడ్లమీద వాహనాల రాకపోకలఅడ్డిచేత కొన్ని ప్రమాదాలు కలుగుచున్నవి. సుల్తాన్ బజారు, ఆబిడ్స్ రోడ్ వంటి ప్రదేశాలలోను, పాఠశాలలు యెక్కువగానున్న ప్రదేశాలలోను, వ్యాపారము హెచ్చుగానున్న ప్రదేశాలలోను యిటువంటి ప్రమాదాలు సంభవించుచున్నవి. మొత్తము మీద నగరవీధులలో ప్రజలయొక్క యు వాహనాల యొక్కయు రాకపోకలను సరిగా నియమించి కట్టుబాటులో నుంచుటకు తగిన చర్యలను తీసికొని, ప్రమాదాలను నివారించుటకు గట్టి యేర్పాటులను గావించ వలసి యుండును.

రాష్ట్రములో ఆత్మహత్యలు

ఈ సంవత్సరము మొదటి నాలుగునెలలలో మన రాష్ట్రమున యెనిమిది వందల అరువదియారుమంది ఆత్మహత్యగావించుకొన్నట్లు తెలియుచున్నది. ఈ సంఖ్య మిక్కిలి ఆందోళనకరముగా నున్నది. ఈ సంఖ్య ప్రకారము ప్రతిరోజు మన రాష్ట్రములో యేడుగురు ఆత్మహత్యగావించుకొనినారన్నమాట. ఈ విషయమై శాసనసభలో ఒకప్రశ్నకు సమాధానమిచ్చుచు యీ ఆత్మహత్యలకు కారణములు కుటుంబ కలహాలు మొదలగునవి కావచ్చునని ముఖ్యమంత్రి గారు తెలిపినారు. కొన్ని సందర్భాలలో ఆర్థికమైన యిబ్బందులు గూడ యిందుకు కారణాలు కావచ్చు. మొత్తముమీద యిన్ని ఆత్మహత్యలు జరుగుట నిజానికి చాల తీవ్రమైన సమస్య. ఈఆత్మహత్యలను గూర్చి సమగ్రమైన విచారణ, పరిశీలన జరుగుట అవసరము. ఆత్మహత్యల నివారణను గూర్చి సరియైన శ్రద్ధ వహించి తగుకృషిని గావించుట మిక్కిలి అవసరము. మన ఆర్థిక, సామాజిక సమస్యల పట్ల శ్రద్ధ తీసికొనుసంస్థలు యీ పరిశీలనను జరుపుట బాగుండగలదని తోచుచున్నది.

న్యూఏజ్ పత్రికలకు నూతనసంపాదకులు

న్యూఢిల్లీ, జులై 8

కమ్యూనిస్టు పార్టీ వారపత్రిక "న్యూఏజ్" సంపాదకత్వాన్ని శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్, అదే పేరుతో నున్న మాసపత్రిక సంపాదకత్వాన్ని శ్రీ ఎస్. ఏ. డాంగేలను నిర్వహిస్తారు.

ఇంతవరకు వారపత్రికను శ్రీ పి. పి. తోషి, మాసపత్రికను శ్రీ బి. టి. రాన్‌దివ్ నిర్వహిస్తుండేవారు

బ్రిటిషిడాడ్ టొబాగోలలో బ్రిటిష్ హైకమీషనరు

లండన్, జులై 9

కామన్‌వెల్త్‌లో ప్రస్తుతం బ్రిటిష్ డెప్యూటీ హైకమీషనర్‌గా ఉంటున్న శ్రీ ఎస్. ఇ. కాంప్టార్ పి ఎమ్ జి. పోర్టుఆఫ్ స్పెయిన్‌లో బ్రిటిష్ హైకమీషనరుగా నియమితులైనారు. ఆగస్టు 31 వ తేదీన స్వతంత్ర ట్రినిడాడ్ టొబాగోలు అవతరించనున్నవి.

కామన్‌వెల్త్‌లో శ్రీ కోస్టార్ కు బదులు శ్రీ జి. కింబర్ బ్రిటిష్ డెప్యూటీ హైకమీషనర్‌గా పనిచేస్తారు. కామన్‌వెల్త్ వ్యవహారాల కార్యాలయంలో పనిచేస్తున్నారు శ్రీ కింబర్. ఇప్పుడు-లాగోస్ లో బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్‌గా కొంతకాలం పనిచేసినారు.

చిత్రజ్యోతి

'కల్కిరావు'

ఈ మధ్య ఒక మిత్రుడు ఇక్కడ గోడలో ఒక మంచి సూచన చేశాడు. చలనచిత్ర సందర్శన శిక్షణ కళాశాల ఒకటి పెడితే బాగుంటుందని. ఎందుకంటే ఇటీవల వస్తున్న అనేక సినిమాల్ని ఎలా చూడాలో తెలియకుండా తెలియకుండా పోతున్నాడు. పైన్స్ ఎంతో ముందుకు ప్రవహించాల్సిన లాక్కుపోతున్నట్లే సినిమాలు కూడా ప్రేక్షకుల్ని ముందుకు (?) లాక్కుపోతున్నాయి.

మన సినిమాలు ఏ వైనాసరే తీసుకోండి-అవి నవరస సమ్మేళనాలు. కనుక ఉండవన్నట్లేదు అంటే పేరుకు కథంటూ ఉంటుందిగాని అది యీ మధ్యకాలపు మాదిరి పట్టాలమీదే (పాత్రల తోటే) నడవాలని లేదు. పాత్రలు నడవడానికి సహేతుకమైన సంఘటనను ఉండనక్కర్లేదు. ఈ సినిమాలో ఎవరెవరు ప్రేమించుకోవాలని వ్రాసిపెట్టి ఉంటే ప్రేక్షకులు కనీ మరి చెప్పెయ్యగలరు. కాని ఆ ప్రేమకు ఎన్ని డ్యుయెట్లు అవసరమో, ఎన్ని నృత్యాలు (వాళ్లు చెయ్యకపోయినా ఇతరులు చేస్తుంటే చక్కగా మధ్యన వెళ్ళి కూర్చుంటారు సినిమాలో వెళ్ళి కూర్చున్నట్లు) అవసరమో, హాస్యం అతికినా అతకకపోయినా ఎలా చిత్రీకరణ చిత్రం నిండా ఎక్కడెక్కడ ఎందుకెందుకు పాడుగుకాలో, ప్రేమించుకున్నవాళ్ళు వాళ్ళ అభిరుచులు వాళ్ళు అమోదించుకోలేక సినిమా విలన్ సాంగత్యంలో కాకుండా ఎందుకు తప్పదో, దాదాపు మూడు గంటల సమయం గడిచేవరకూ కష్టాలొంతర్లు మీద పడుతూపడుతూ ఉండి చిత్రం 16 వేల అడుగుల సెల్యూలాయిడ్ పట్టంలో పడ్డతర్వాత ఎలా గట్టెక్కిపోతాయో-ఇవేవీ ప్రేక్షకులు ఊహించుకోలేకపోతున్నారు. అవును నిర్మాతకు, దర్శకులకి, రచయితకు మాత్రమే తెలిసే యీ వ్యవహారాలు ప్రేక్షకులకు అర్థమైపోతే సినిమా కావరాలు వీధిన పడవుటండి!

అందుకనే ఆ మిత్రుడన్నాడు- ఈ మధ్య సినిమాన్ని చూడడం కూడా ఒక కళగానే ఉంటూన్నదని. సినిమాల్లో చూస్తున్న కథల్ని, నాటిలో సంఘటనల్ని, ప్రేమల్ని, కష్టాల్ని సమన్వయపరుచుకోడానికి బుద్ధి పరిపోవడం లేదట. ఎలా సరిపోతుంది పాపం! చలనచిత్ర పరిశ్రమలో ఉన్నంత మేధావులా ప్రేక్షకులు? డబ్బున్నవాళ్ళు పెట్టుబడులు పెడతారు కళ పేరుతో వ్యాపారం చేస్తారు. సినిమా పరిశ్రమను కళ అనడంకన్న వ్యాపారమనడమే మంచిదని అమధ్య ఒకదర్శకుడే కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడని పత్రికల్లో చదివి నంతోషపడ్డాను- ఆపరిశ్రమలో డబ్బు పోయి వస్తూనే ఉంటుంది. సినిమా పరిశ్రమలో ఉన్న ఆకర్షణ అలాంటిది. వస్తే వేలమీద లాభం, పోతే వేలమీదదివాలా- ఇక ఆకర్షణం చేసే ఆకర్షణే- సినిమారంగంలో ఉండే ఖుషీ, రంజు ఇంకోచోట కరవే అనిపించుకుంటున్నాను. అవునైనది, పనోలా లేకపోతే పాండీ బజార్లు, తేనాంపేటలూ తిరిగేదెందుకు?

తర వెనక జాగోలాలో మన తెందుకు గాని- సినిమా పరిశ్రమల్లో ఉన్నవాళ్ళంతా చాలా మంచి చదువుకున్నవాళ్ళేకదా- ఎందుకు చెత్త చిత్రాలు కావాలని నిర్మిస్తారో అర్థం కాదు. ఆధునిక యువతీ యువకులకు లేని ముహూర్తాల నమ్మకం సినిమా వాళ్ళలో ఉంది. గ్రంథ చౌర్యం భావ చౌర్యాలతో సినిమా వాళ్ళకు సమంతగా ఇంకోళ్ళకు ఉండదు. ఇప్పుడు సినిమాల్లో నడుస్తున్నది తర్జుమాయుగం-డబ్బింగ్ యుగం.

మార్కెట్లో చూస్తే వందలాది బ్రాండ్ నవలలు కనిపిస్తుంటాయి. మన చిత్ర నిర్మాతలకు -ముఖ్యంగా తెలుగువారికి- పరాయిభాషల్లో నిర్మింపబడి ఉన్న చిత్రాల తర్జుమా వైపో, అరవసినిమాల డబ్బింగ్ వైపో మనస్సు మళ్ళుతుంది తప్ప తమ పరిశ్రమను నిర్వీర్యం కాకుండా చూసుకుందామనిపించదు. రిస్కు తీసుకోడానికి భయపడుతూనే మననిర్మాతలు రిస్కులోపడుతున్నారు యీ ప్రవృత్తివల్ల. హిందీరంగంలో కనీసం కొత్తముఖాలనైనా వాడి చిత్రానికొంత ప్రవేశపెడుతున్నారు. మనవాళ్ళు ప్రవేశపెడతారు అప్రధాన పాత్రలకు కొత్త ముఖాల్ని. వాళ్ళు అప్రధానులుగానే పాండింజారు పేరుమెట్లమీద పానగల్లు పొడుగులోను ప్రతుకుతుంటారు. మన నటీనటులకుకూడా యీపరిశ్రమ ఒక మిరాసిలాగా తయారైంది- కొత్తవాళ్ళు అడుగుపెట్టనివ్వే తత్వం పరిశ్రమలో నేలేదని సినిమా తత్వజ్ఞులంటుంటారు. లేకపోతే మద్రాసు పోయి పదిపదిహేను సంవత్సరాలు దిక్కు లేని జీవితం గడిపి స్టుడియోల్లోనూ నిర్మాతలన్నవారి దగ్గరా, దర్శకులచుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే ఎప్పుడో ఒకచోట పట్టుకొనే పాత్రో ఒక చామరంవీచే పాత్రో దొరవచ్చు. ప్రేక్షకులు తోరిసామాత్రం ఇక కొత్త ముఖాలు ఎక్కడ్నుంచి వస్తాయండి!

అయినా మాత్రం సినిమాల్ని ప్రేక్షకులు చూడడంలేదు కనుకనా! చిత్రం వచ్చినా పోళ్ళవద్ద క్యూలుకట్టి నిలబడి అపరిశ్రమకు తమ విరాళం రూపాయో రూపాయిన్నరో ఇచ్చుకోక తప్పడం లేదు. పరిశ్రమపట్ల ప్రజలు ఇంతమోజు, అభిమానంచూపుతున్నారు కాబట్టి చిత్రనిర్మాతలుగానీ, నటీనటులుగానీ, దర్శకులుగానీ, రచయితలుగానీ ప్రజలపెత్తిమీద తమవ్యాపారపరుకుల్ని దుర్దుతున్నారే తప్ప ప్రజల పట్ల, దేశంపట్ల తమ బాధ్యతల్ని గుర్తిస్తున్నట్లు తోచదు. చలనచిత్ర పరిశ్రమ ఒకగాడిలో పడి నడుస్తున్నదిగానికున్న అభివృద్ధి సరిపడక సంప్రదాయాలు పనానవ సమాజానికి లేవు

బరిమైన కథను, చిక్కని రచనను పరుచుకొంటే చిత్ర నిర్మాణ వ్యయం రాలాతగ్గుతుంది చిత్రాల్ని ఒక ప్రయోజన దృష్టితో తయారు చేయడానికి పూనుకొని వాటిని నవరస సమ్మేళనాలుగా, జనబాహుళ్య సాధకాలుగా రూపొందించడానికి కావత్రయ పడకపోతే సెల్యూలాయిడ్ పట్టు దానితో నిర్మాణ వ్యయమూ మరింతతగ్గుతుంది. ప్రజలకు సాల్వాల్యూ మీద నే దృష్టిఉంటుందనుకొని నిర్మాతలు సినిమా వాల్యూను ఛానిచేస్తున్నారు సినిమాల్లో కారాగణానికేచ్చే ప్రచారాన్ని తగ్గించి తెరవెనుక పనిచేసే సాంకేతికులకు ఇచ్చే ప్రాధాన్యం ప్రచారం పెచ్చిస్తే విలువైన సినిమాలు రావడం ప్రారంభం కావచ్చు. ఇప్పటివచ్చినట్లు కారాగణానికి ప్రచారంఇస్తూ సినిమాల్లోఫలానా కారాలే ఉండాలి కాలోలని ప్రేక్షకులు సినిమా విలువలమీదకన్న కారాలమీద విలువలు మోజులుపెంచుకొనే మార్గానికి నిర్మాతలే ప్రేక్షకుల్ని బెట్టుకున్నారు. పరిశ్రమలోని తమవ్యాపారదృష్టితోను, పరిశ్రమలో పేరుకుపోయిన రాజకీయాల దృష్టితోను ప్రేక్షకుల దృక్పథాన్ని ఒక అవమార్గములో ప్రవేశపెట్టడం నేర్చుకున్న నిర్మాతలు చివరకు ఆశయాలు పెట్టుకొని తీసేచిత్రాలు ఫెయిల్ అవుతాయని ప్రేక్షకులమీద నెపంనెట్టేస్తున్నారు.

ఇప్పటికైనా చలనచిత్ర పరిశ్రమలోనివారు స్టార్ వాల్యూమీద పెంచడం మాని పాంకేతిక ప్రతిభమీద ఆధారపడి సినిమాలుతీస్తే మంచి కథ, మంచి అదర్శాలూ పరిశ్రమకు అబ్బుతాయి. లేకపోతే ఏదో శుభముహూర్తము చూసి ఎవరోఒకరు "సినిమాలు చూడడం ఎలా! అనే గ్రంథమైనా వ్రాయాల్సివస్తుంది: లేదా మామిత్రుడన్నట్లు చలనచిత్ర సందర్శన శిక్షణ కళాశాల అయినా ఏర్పాటుచేయాల్సి వస్తుంది.

(శాంతాభానీ క్లబ్ లో జరిగిన తెలుగు సినిమాలు చూసిన అనంతరం మా వాజమ్మ దేసిన ఉపన్యాసం భాగాలు)

...—

బ్రహ్మాండ గురుకుల ఆశ్రమం ప్రారంభోత్సవం

నాచవరంలో శ్రీ డి. యల్. ఆనందరావుచే

మెదక్, జులై 8

నాచవరంలో తెలంగాణ్ణ బ్రహ్మాండ గురుకుల ఆశ్రమమునకు యువజన కార్యక్రమాలశాఖ తైలెక్టర్ శ్రీ డి. ఎల్. ఆనందరావు గతవారంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆశ్రమంలో రెసిడెన్షియల్, యూనిక్లబ్ యేర్పాటుచేయబడినవి. ఈ సంస్థలో సాంస్కృతికవ్రాద దృశకార్యక్రమాలు నిర్వహించుటయే కాక యువకులకు వ్యవసాయ రంగంలో శిక్షణ యివ్వబడుతుంది.

నాచవరంలోని శ్రీ ఎస్. చంద్రమౌళి అనే ఒక భూస్వామి విరాళంగా యిచ్చిన 12 ఎకరాల స్థలంలో ఆశ్రమంనిర్మించబడింది స్టేటుసోషల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సభ్యులు శ్రీ కాలిరెడ్డి వర్గాల్ బ్లాక్ బి. డి. ఓ శ్రీ తపార్, ఎస్. యి. ఓ. శ్రీ ప్రసాదరావు ప్రభృతులు స్థల దాత శ్రీ చంద్రమౌళి విరాళాన్ని పేర్కొంటూ ఆయనను అభినందించారు. ఈ సంస్థ నాచవరం గ్రామానికి చుట్టుప్రక్కల వున్న 8 గ్రామాలకు కేంద్రంగా వుంటుంది- ఆశ్రమం ప్రారంభోత్సవ సభలో శ్రీయుతులు పోరాటి నారాయణరావు, కే పరిహనుమాన్ ప్రభృతులు ప్రసంగించారు.

నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలమునకు రోడ్డు

నిర్మించాలని పల్నాడుతాలూకా కాంగ్రెస్ సంఘం అభ్యర్థన

గురజాల, జులై 8

పల్నాడు తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశము గతనెల 26న గురజాలలో తాలూకా కాంగ్రెస్ కార్యాలయ భవనములో శ్రీ బొల్లా అదినారాయణరావు అధ్యక్షతన జరిగింది. ఈ కింది తీర్మానములు సమావేశంలో ఆమోదించబడినవి. మాజీపంచాయతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు శ్రీ అచంట లక్ష్మీపతి మృతికి సమావేశంలో సంతాప తీర్మానాలు చేయబడినవి

ఉత్సాహవంతుడును యువకుడును ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అయిన శ్రీ దామోదరం సంజీవయ్యగారు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికఅయినందుకు యీ సభవారు తమ హర్షమును తెలియచ్చుచూ తీర్మానించడమైనది ఈ ఎన్నికపట్ల కాంగ్రెసుపైకమాండ్ వారు యువకుడయిన ఒక ఆంధ్రపౌరుని ఏకగ్రీవముగా ఎన్నికచేయుటలో దనుకరలిన విజ్ఞత సువిశాల దృక్పథమువల్ల యీ సభవారు కృతజ్ఞతను వ్యక్తపరచారు

ప్రాథమిక సభ్యత్వము ఇంతవరకు చేర్పించినవిన్ని, చేర్పించ వలసినవిన్ని త్వరలో పూర్తిచేయించి ఈనెల 30వ తేదీలోపల తాలూకా కాంగ్రెస్ సంఘ కార్యాలయమునకు రుసుముతోసహా పంపించగలందుకు మండలకాంగ్రెస్ సంఘములను, కార్యకర్తలను హెచ్చరించారు

వాగార్జునసాగర్ నుండి శ్రీ గిరిపాడు వరకు శ్రీ శైలమునకు వర్షాయాణవాడా పాకర్యమును కలిగించుటకు వర్షాభావమువారు ప్రయత్నము చేయుచున్నట్లు తెలిసి ఈసభవారు తమ సంతోషమును ప్రకటిస్తూ, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలము వరకు చేయించవలసిన రోడ్డు విషయములో పరిధిలోన దర్యాప్తు జరిపించి వీలయినంత తక్కువ దూరములో పశ్చాత్కోడ్డు నిర్మాణము వర్షాసమాటు చేయించ వలసినదిగా యీ లోగా పల్నాడుతాలూకాలో సాగర్ నుండి శ్రీగిరిపాడు వరకున్నూ, శ్రీగిరిపాడునుండి కర్నూలుజిల్లాలో ఎర్రగుంటపాలెం వరకున్నూ, పాలెస్టు రోడ్డును అనటివండి శ్రీశైలము వరకున్నూ అవసరమయిన పోట్లల్లా చేయవలసిన శాశ్వతాలికపు మరమ్మతులు చేయించి అతిత్వరలో సాగర్ నుండి శ్రీశైలంవరకు బస్సులు నడిపించవలసినదిగా ప్రభుత్వమును కోరుచూ తీర్మానించటమయినది. ఈ విషయమై ప్రభుత్వముతో అవసరమయిన సంప్రదింపులు ఉత్తర ప్రత్యుత్తరములు రాయబారములు జరుపుటకు పానిశ్రీ శాసనసభ్యులు తాలూకా కాంగ్రెసు కార్యదర్శులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడమయినది. యీ కమిటీ కన్వీనర్‌గా శ్రీ కంకాల రామదాసుగారిని యెన్నుకొనడమయినది. కమిటీ సభ్యులను మరికొంతమందిని కోఆప్టు చేసుకొనుటకు కన్వీనర్‌గారికి అధికారము యిస్తూ తీర్మానించడమయినది. ——

ఉయ్యూరు అగ్నిబాధితులకు 2 వేలు

అధ్యక్షులరాలిచే విరాళం

హైదరాబాదు, జులై 8

ఉయ్యూరు అగ్నిబాధితుల సహాయార్థం ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు రు. 2 వేలు శ్రీమతి లలితాసదాయ రు. 2 వేలు విరాళంగా పంపింది. కృష్ణాజిల్లాలోని ఉయ్యూరులో ఈమధ్య అగ్నిప్రమాదము సంభవించి పలువురు అస్తిపాస్తులను కోల్పోయిన విషయం పాఠకులకు విదితమే. గవర్నర్ శ్రీ సర్దార్ యింతవరకే 2 వేల విరాళమంపారు.

మరఆయా

మాస్కో, జులై 8

అల్లారు ముద్దుపావ అల్లరిచేస్తోందో ఆడుకుంటోందో, ఏడుస్తోందో అన్న చింతలేకుండా, గృహిణి తన పనులు తాను చేసుకోడానికి వీలయిన పరికరం ఒకదానిని, జర్మన్‌కంపెనీ ఒకటి కనిపెట్టింది. దీనిలో ఒక మైక్రోఫోన్ వుంటుంది. దీనిని శిశువు పడుకున్న తొట్టెకి తగిలించి, దానిమంచి వచ్చిన తీగలని రేడియోకి తగిలిస్తారు. తల్లి మిటకొక్కినప్పుడల్లా మైక్రోఫోన్ పని చేస్తుంది. దానివల్ల తొట్టెలోబిడ్డ ఏడుస్తున్నదో ఆడుకుంటున్నదో వినడానికి వీలవుతుంది. అంతేకాదు ఆ పనిపాపచేసే ప్రతిశబ్దం వింటూ తల్లిఆనందముగా కాలం గడుపగల్గుతుంది.

సగరానికిడా॥రాజేంద్ర ప్రసాద్ ఆగమనం

విమానాశ్రయంలో గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతుల స్వాగతం

హైదరాబాదు, జులై 8

మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు మధ్యాహ్నం [illegible] చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ [illegible], ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి మంత్రులు శ్రీ డా॥ చెన్నారెడ్డి, శ్రీ పల్లంరాజు, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి బ్రహ్మయ్య స్వాగతంచెప్పి పుష్పమాలలతో సత్కరించారు.

విమానాశ్రయం నుండి గవర్నర్ తో కూడి డా॥ ప్రసాద్ రాజ్‌భవన్ చేరారు ఈ పర్యటనలో యిచట లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో డా॥ ప్రసాద్ గడుపుతారు అయ్యపాటు కార్యక్రమాలు శ్రీమతి రాజ్యలక్ష్మి దేవి, కుమారుడు శ్రీ కె. పి. వర్మ, శ్రీమతి వర్మ ఇద్దరు నర్సులు, డాక్టరు, కార్యదర్శి యిచటికి వచ్చారు

పాట్నానుండి డా॥ ప్రసాద్ ఈ ఉదయం విమానంలో బయలు దేరి నవుడు బిహార్ పి. సి. సి. అధ్యక్షులు ఎ. శ్రీ. అధ్యక్షులు, బిహార్ మంత్రులు ఆచార్య, లతీఫ్ వర్మ, మహేష్ ప్రసాద్ సిన్హా ఎల్. ఎన్. మిశ్రా (స్పీకర్) పెద్దలు అధికారులు అధికారులు వీడ్కోలుతెప్పారు.

—...

7 గురు భారతీయ మ్యూజియం ఆఫీసర్లు

పశ్చిమ జర్మనీకి పయనం

న్యూఢిల్లీ, జులై 8

జర్మన్ రెపబ్లిక్ ఆహ్వానముపై కేరళలోని మ్యూజియమ్‌లకు చెందిన 7 గురు ఆఫీసర్లు గత నెల 23వ పశ్చిమ జర్మనీకి బయలుదేరి వెళ్ళారు. శిక్షణ నిమిత్తం వారు సాగిస్తున్న ఈ నాల్గువారాల పర్యటనలో పశ్చిమ జర్మనీలోని అయా మ్యూజియమ్‌లను సందర్శిస్తారు.

హేగ్‌లో జులై 4, జులై 11 వ తేదీలమధ్య జరిగే అంతర్జాతీయ మ్యూజియమ్‌ల మండలి ఆధ్వర్యంలో సాధారణ సమావేశానికూడా వీరు హాజరవుతారు.

పశ్చిమ జర్మనీకి బయలుదేరి వెళ్ళిన ఈ మ్యూజియం ఆఫీసర్లలో ఈ కింది వారు కూడా ఉన్నారు.

శ్రీ సి. శివరామమూర్తి, కీపర్, పేపరల్ మ్యూజియం: న్యూఢిల్లీ, శ్రీ ఎన్ టి. సత్యమూర్తి, సూపరింటెండెంటు, మద్రాసు ప్రభుత్వ మ్యూజియం, మద్రాసు.

.... ..

దేవరకొండలో కలరా వ్యాధి నిరోధ చర్యలు

దేవరకొండ, జులై 8

దేవరకొండలో కలరా వ్యాధి వ్యాపించే సూచనలు కనబడగానే శ్రీ రత్నారావు హెల్త్ ఇన్స్పెక్టర్ చేసిన కృషివలన వ్యాధి వ్యాపించలేదు. ఇప్పటికి సుమారు (80) మందికి కలరా ఇంజక్షన్లు ఇవ్వబడ్డాయని తెలిసినది

భూమిశిస్తు పెంచింపు బిల్లుకు గ్రామాలలో నిరసన సభలు

భూమిశిస్తు పెంచింపు బిల్లుకు వ్యతిరేకంగా ఇప్పటికి దాదాపు (50) గ్రామాలలో బహిరంగ సభలు జరిగినవి ఈ సభలలో శ్రీయుతులు వల్లా వర్తకాల్ ఎల్మినేటి పెద్దయ్య (శాసన సభ్యులు) ఇతరులు ఉపన్యసించారు.

టెలిఫోన్ కాల్ ఆఫీసు

ఇక్



హైదరాబాదు-ఎ

జులై 5 గురువారం

408.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: (విజయవాడ నుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 విజయవాడ వరలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమము 8-45 వర్షాపార సమాప్తి.

మ: 11-40 మధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వివరె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాదు వివరె, 2-30 కాశావరణ మారన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వర్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీ లోకగీతలు, 7-30 మాపూళ్ళో: రావిశెట్టి ప్రవచనము, దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో వార్తావాహిని, 8-40 విరామ సంగీతము, 8-45 బడిగులాం అలీ ఖాన్: తుమ్రీ, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ కావ్య కార్యక్రమం, (విజయవాడనుండి రిలే) 10-00 ఎస్.ని ఆర్. భటీ: ఖయాల్, 10-30 కాశావరణ మారన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

48.08 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవరె, 8-45 ప్రసార సమాప్తి.

48.08 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైద్రాబాద్ ఎ వరె, 12-10 శాంతిసుప్రభాత్యం, 12-30 హైద్రాబాద్ ఎ వరె, 1-00 ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి, 1-30 హైద్రాబాద్ ఎ వరె, 2-00 ఎమ్. ఎస్. మహాదేవన్, 2-30 కాశావరణ మారన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం

మొరార్జీ యూరోపు పర్యటన పట్ల అమెరికా హర్షం

వాషింగ్టన్, జూలై 3

భారతదేశ తృతీయ ప్రణాళికకు ఆర్థిక సహాయం పొందు నిమిత్తము ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ యూరపు దేశాల పర్యటనకు బయలు దేరుటపట్ల అమెరికావిదేశాంగశాఖ హర్షం వెలిబుచ్చింది.

మహారాష్ట్ర శాసనసభ

బొంబాయి, జూలై 3

మహారాష్ట్ర శాసనసభ డాక్టర్ రాయ్, పురుషోత్తమ్‌దాస్ టాండన్‌ల మృతికి నిన్న సంతాపాన్ని ప్రకటించింది. ప్రశ్నోత్తరాల సమయము తర్వాత వీరిద్దర్ల గౌరవ సూచకంగా శాసనసభ సమావేశం వాయిదావేయబడింది. రేపటికి సభ వాయిదా వేయబడే ముందు సభ్యులు రెండు నిముషాలపాటు మౌనముగా తీర్థ శేషులశ్శాంతికై ప్రార్థనలు చేశారు.

7-20 హైద్రాబాద్ ఎ వరె, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీత: 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

867.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: అన్నమాచార్యకీర్తనలు, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అవిలేటి వెంకయ్య వాదస్వరం, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-20 లలిత సంగీతం, 11-40 మాధ్యమికపాఠశాలలకు, 12-10 భక్తి కీర్తనలు, 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే), 1-00 అవిలేటి వెంకయ్య: వాదస్వరం 1-30 రేడియో కళాశాల, విశ్వవిద్యాలయాలకు, కదంబ కార్యక్రమం 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, వర్షాపార సమాప్తి.

సా: 6-00 స్థానికవర్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రవచనం, (హైద్రాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతము: 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతము, 9-30 జాతీయ కావ్య కార్యక్రమము, 10-00 సంగీత రూపకముల నుండి పాటలు. 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రామానుజులుగారి చంద్రయ్య

ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, జూలై 3

బంగారం	124-00
ఆర్నోల్ డిప్	124-25
వరకము	98-00
వెండి (100)	211-00
వెండి చిల్లర	2-19



నేపాల్ మంత్రి వర్గంలో మార్పులు: విస్తరణ

ఖట్మండు జూలై 3

నేపాల్ రాజు మహేంద్ర మొన్న రాత్రి తన మంత్రివర్గంలో కొన్ని మార్పులు చేయుటేగాక కొందరు నూతన మంత్రులను గూడా నియమించారు.

రాజభవన్ వ్యవహారాల మంత్రిగా నున్న డా: తులసీగిరి మంత్రివర్గ ఉపాధ్యక్షుడుగా నియమింపబడ్డాడు మంత్రివర్గానికి నాయకుడు మహేంద్ర రాజే. డా: గిరిస్థానంలో శ్రీ హృషికేశ్ పి విదేశీ యాంగ మంత్రిగా నియమింపబడ్డాడు.

పాయింతవరకు ఆర్థిక శాఖ మంత్రిగా నుండేవారు. ఇప్పుడు ఆర్థిక శాఖ శ్రీ సూర్యబహద్దుర్ థాపా కేటాయింపబడింది. జాతీయ గైడెన్స్ మంత్రి శ్రీ విశ్వబంధు థాపా అదనముగా హోంశాఖను నిర్వహిస్తాడు. నలుగురు సహాయమంత్రులను మంత్రులుగా మార్చి, వారిస్థానే కొత్తగా మరో నల్గురు సహాయమంత్రులు నియమింపబడ్డారు.

శ్రీ కేశ్ త్రిభువన్ రాజు జన్మదినోత్సవమైన నిన్ననే పైమంత్రివర్గ మార్పులు జరుగుట గమనింపదగియున్నది.

పాతమంత్రివర్గంలో 10 గురు మంత్రులు, 6గురు సహాయమంత్రులుండేవారు. మంత్రివర్గ ఉపాధ్యక్ష పదవిలేదు.

శ్రీయుతులు ఎస్. పి సింగ్. పి. ఎస్. ఝా, కె. ఎస్. విష్ణు, బి, ప్రధాన్ మంత్రులుగా మార్పుబడి వారిస్థానే శైలేంద్ర కుమార్, జి-పి- బురోధి జి. పి.పి. సాక్య, ఖర్గ బహద్దుర్ సహాయ మంత్రులుగా నియమింపబడ్డారు.

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ ఉష్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జూలై 3

(క్లింటల్ ధరలు)

పాలకుంబులు బియ్యం	55-00 58-00
గుజ్జలు	61-00 62 00
నెం. 19 నెంబర్లు	58-00 59-00
కొడ్డుబియ్యం	49-00 52 50
గర్కలు	60-00 58-00
నాణకరాలు	56-00 61-00
బంగారు తీగెలు	65-00 68 00
గొల్లెబియ్యం	48-00 47-00
24 నెంబర్లు	65-00 68-00
ఎస్.కె.కె. బియ్యం	64-00 66-00
కొత్తపాంబర్లు	66-00 79-00
పాతపాంబర్లు	
కుసుమ బియ్యం	59-00 60-00
పల్లకొన్నలు	38-00 41-00
తట్టికొన్నలు	39-00 42.50
తెల్లకొన్నలు	46-00 50-00
నమువు	170-00 172-00
కందులు పెద్దవి	50-00 53-00
కందులు చిన్నవి	46-00 48-00
మినుములు	74-00 80-00
పెసగలు	44-00 46 50
పెసలు	45-00 50-00
తలవలు	28-50 31-00
తెల్లం	47-00 57-00
మిరపకాయలు	145-00 20F-00
చింతపండు	78-00 108-00
పుల్లిగడ్డ	90-00 100-00
యెల్లిగడ్డ	88-00 105-00
తిల్లనువ్వులు	108-00 185-00
శనుగులు	56-00 -5800
ఎనియాలు	57-00 58-00
కుసుమలు	54-00 57-00
ఇలాతిపల్కు పెద్దది	102-00 104-00
ఇలాతిపల్కు నం: 18	74-00 78-00
సన్న గోధుమలు	61-00 70-00
లావతి గోధుమలు	52-00 60-00
పత్తిగింజలు	85-00 89-00
కందులు పెద్దవి	50-00 58-00
కందులుచిన్నవి	44-00 47-50
గంధివవ్వు పెద్దది	70-00 72-00
గంధివవ్వు చిన్నది.	62-00 64-00
పెసగవవ్వు	52-00 56-00
మినువవ్వు	108-00 110-0
పెసరవవ్వు	70-00 71-00
పల్కుమాకె 10 కిలో	17-94 18-00
కల్నిపిండి	24-50 24-75

గరిష్ఠ పరిమితిచట్టం క్రింద అదనపు భూమి

ఇంతవరకు ప్రభుత్వం స్వాధీన పరుచుకోలేదని రెవిన్యూమంత్రి వెల్లడి

హైద్రాబాదు, జూలై 3

భూసమస్యా గరిష్ఠ పరిమితిచట్టం 1960 క్రింద ఆంధ్రప్రదేశ్‌లో యింత వరకు అదనపు భూమిని ప్రభుత్వము స్వాధీనపరచుకొని పంపిణీ చేయుట జరుగలేదని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తెలిపారు.

చట్టం ప్రకారం అదనపు భూమిని నిర్ణయించుటకు ప్రభుత్వం ప్రత్యేక నిబంధనని యేర్పాటు చేసింది. భూస్వాములనుండి తమ పేరనున్న పట్టా భూముల జాబితా కోరబడింది. జాబితాలు యింకా అందకయేయనివారికి నోటీసులుకూడ యీయబడినవి.

భూస్వాములనుండి జాబితాలందిన తర్వాత అదనపుభూమి యెంతో నిర్ణయ మగును.

రాష్ట్రంలో భూదానోద్యమంక్రింద విశాలమీయబడిన భూమివిషయంలో చట్టం రూపొందించనున్నట్లు మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

మద్రాసుకు శ్రీ సుబ్రహ్మణ్యం రాక

మద్రాస్, జూలై 3

కేంద్ర భారీపరిశ్రమలు, ఉక్కు మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఢిల్లీ నుండి నేడు యిచటికి వచ్చారు. నగరములోని కొన్ని ముఖ్య పరిశ్రమలను చూచినతర్వాత జులై 6 న ఆయన తిరుచిరాపల్లి వెళ్తారు. అచట హెవీఇంజినీర్ ప్లాంటు యేర్పాటుకు యొంపిక చేయబడిన స్థలాన్ని పరిశీలించి ఆ తర్వాత కోయంబత్తూరు దర్శించి జులై 7 న ఢిల్లీ తిరిగివెళ్తారు.



మన ప్రణాళికలు: విదేశీ సహాయం

టి. సూర్యనారాయణరావు

మన మూడవ ప్రణాళిక పదికోట్ల రూపాయల యెత్తున కోట్టుబడిచేయ సంకల్పించింది. ఇందులో కొంతభాగ మూడవవంతు విదేశీసహాయం వల్ల సమకూర్చు కోవాలి. పాలికా ఈ ప్రణాళికా కాలంలో ఏ 500 కోట్ల రూపాయలకు పైగానో మనం విదేశీ ఆర్థిక సహాయం సంపాదించగలిగి వుంటే పదేపన్ను మాట. ఈ పైకంతో భారీ పరిశ్రమలు, విద్యుత్తు, రవాణా సౌకర్యాలు, కొంత రంగాలలో ప్లాను అంచనాల ప్రకారం వస్తు సామగ్రిని, నిధులను పొందగలం అయితే ఈ మొత్తాన్ని- పాలకు 500 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని- సంపాదించడం ఎలాగ, అనేది పెద్ద ప్రశ్న అయికూర్చున్నది. ఈ 1962-63 సంవత్సరానికి, ఆ తర్వాత కాలానికి కాలపరిమితి నేకరణకై మన ఆర్థిక మంత్రి బిరోపా యాత్ర చేస్తున్నారు. బ్రిటన్, బెల్జియం, ఫ్రాంస్, జర్మనీ మొదలైన దేశాల పర్యటన చేపట్టబూనుకున్నారు ఈ వుద్దేశ్యం తోనే. కాని విదేశీ ప్రయాణం జయప్రదం కాగలదని మన అందరి ఆశ.

భారత సహాయక సమితి

ప్రపంచంలో మొదటిపాటిగా అభివృద్ధి పథకాలతో ఇండియా అంతటి దేశం ప్రజాస్వామ్య-సామ్యవాద పద్ధతులై ఆర్థికాభివృద్ధి ప్రణాళికా బద్ధంగా పొంద ప్రయత్నిస్తున్నది. దీనికి ఇతర దేశాలు తోడ్పడు చేయుదానికి ముందుకు వస్తున్నాయి. పశ్చిమ రాజ్యాలలో-ముఖ్యంగా అమెరికా, బ్రిటన్ దేశాలు-ఈ మన ప్రణాళికకు కాగా సహాయపడవలెనని నిశ్చయం కల్గింది. ఈ నిశ్చయాన్ని పూర్తి పర్చేందుకు ఒక సమితి ఏర్పడింది- కాన్సెంట్లక్రింద దీన్ని భారత సహాయక సమితి-ఎయిడ్ ఇండియా క్లబ్- అంటున్నారు. ఇది 1958 లో వాషింగ్టన్, (అమెరికా)లో ఆరంభ మైంది. దీని ఫలప్రదానికి అప్పటి మన ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు ఎంతో శ్రమించారు. 1960 నుండి ఈ సమితి నిర్మాణ కార్యక్రమానికి దిగింది. ఇందులో అప్పటికి చేరిన ప్రభుత్వాలు-అమెరికా, ఇంగ్లండు, కెనడా, జపాన్, పశ్చిమ జర్మనీ, తర్వాత కొన్నాళ్ళకు ఫ్రాన్స్‌కూడ చేరింది. స్వీడన్, డెన్మార్క్, హాలెండ్, ఆస్ట్రియాలవంటి ఇతర పశ్చిమవర్గ రాజ్యాలలోగూడా ఇందులో చేరడానికి ఉత్సాహం వెలిబుచ్చుతున్నాయి. ఇదిగాక ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ-తదితర బహుళరాజ్య సమితి సంస్థలుగూడా ఇందులో పాల్గొంటున్నాయి. ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్ కార్యదర్శం వహించి ఇతర దేశాలను ఒక చోటికి చేర్చి చర్చల పాలుజేయడానికి ఎంతో తోడ్పడుతున్నది.

అయితే ఈ సమితిలో రెండు ఇబ్బందులేర్పడినాయి. 1. రష్యాగాని, దాని పర్శ రాజ్యాలుగాని ఈ సమితిలో చేరలేదు. కాని ఇతరత్రా సహాయం చేస్తున్నాయి. 2. సమితిలో అమెరికా అత్యధిక పాత్ర వహిస్తున్నది. రాజకీయంగా మనకు అమెరికా అభిప్రాయ భేదాలేర్పడినప్పుడు ఈ సమితి చర్చలుగూడా దెబ్బతింటున్నాయి. ఈ లోపాలున్నప్పటికి సమితి ఇప్పటివరకు పెద్దమేలే చేసిందని చెప్పాలి. గత సంవత్సరం మే-జూన్ నెలలలో సమితి సమావేశం జరిగింది. అప్పుడు అర్హుల సభ్యులు పోలైనారు-అమెరికా, ఇంగ్లండ్, కెనడా, జర్మని, ఫ్రాంస్, జపాన్, ప్రపంచ బ్యాంక్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థగూడా పాల్గొన్నాయి. పీడుకాళ రెండు మూడు పశ్చిమ రాజ్యాలుగూడా పోలైనాయి. దీని పర్యవసానముగా మనకు మూడవప్లాను కాలంలో మొదటి రెండు సంవత్సరాలకుగాను కొన్నికోట్ల రూపాయలకు పైగా-రెండువేల మిలియన్ల డాలర్లు-ఋణానికోసాట్లు చేయబడినాయి. దీనిలో సగం అమెరికా ఒక్కటే ఇచ్చింది. ఈ ఇవ్వడంతో కాటు ఒక షరతుపెట్టింది: తమ సామ్యవాద సరిహద్దుగా పైకాన్ని ఇతర దేశాలు సమకూర్చాలి. అప్పుడే తన వెయ్యి మిలియన్ల డాలర్లు, లేక 500 కోట్ల రూపాయలు ఇవ్వగలదు. చర్చలపై చర్చలు జరిగి, ప్రపంచ బ్యాంక్, ఇతర సభ్యులు సహకార సమ్యాధ్యాలతో 1000 కోట్ల ఋణం ఇవ్వగలమని ఆ సమితి సంవత్సరం క్రిందట హామీ ఇచ్చింది.

ఆరువు బరువులు

1961-62 వ సంవత్సరం కాలానికి ఋణం మనం సంపాదించేస్థితి కాని 1962-63 సంవత్సరపు కొటాలకు కొంత సంక్లిష్టం ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందులు ఇలాగ కల్గుతుంటే, ఇంతలోనే రాజకీయ స్వర్ధలేర్పడినాయి. ఒక్క గోవా సంగతే చూడండి. అమెరికా ఆ విషయంలో మనకు నీతులు కొంత బోధించింది. కాశ్మీర్, నికాయాధీకరణ విషయాలలోనూ అభిప్రాయ భేదాలేర్పడినాయి. ఇటీవలే రష్యామంత్రి మనం కొండాపుర కొంటున్న ఎస్. బి- జి- పూచుకి విషయంలో రేపిన దుమారం మనకు తెల్సిందే. ఈ రాజకీయ విభేదాలు ఇండియా సహాయక సమితిని కలవర పర్చినవి. గత మే నెలలో సమితి సమావేశమైంది వాషింగ్టన్‌లో- కాని ఆశాకిరణాలతో రాజధాని ఆ సమావేశం ఈ సంవత్సరం కాలానికి ఆర్థిక సహాయంగూడా చర్చించడంగా కాలయాపన జరిగింది- అభివృద్ధిచెందుతున్న దేశాలకు సహాయపడవలెనని నిశ్చయం కల్గింది. ఈ నిశ్చయాన్ని పూర్తి పర్చేందుకు ఒక సమితి ఏర్పడింది- కాన్సెంట్లక్రింద దీన్ని భారత సహాయక సమితి-ఎయిడ్ ఇండియా క్లబ్- అంటున్నారు. ఇది 1958 లో వాషింగ్టన్, (అమెరికా)లో ఆరంభ మైంది. దీని ఫలప్రదానికి అప్పటి మన ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు ఎంతో శ్రమించారు. 1960 నుండి ఈ సమితి నిర్మాణ కార్యక్రమానికి దిగింది. ఇందులో అప్పటికి చేరిన ప్రభుత్వాలు-అమెరికా, ఇంగ్లండు, కెనడా, జపాన్, పశ్చిమ జర్మనీ, తర్వాత కొన్నాళ్ళకు ఫ్రాన్స్‌గూడ చేరింది. స్వీడన్, డెన్మార్క్, హాలెండ్, ఆస్ట్రియాలవంటి ఇతర పశ్చిమవర్గ రాజ్యాలలోగూడా ఇందులో చేరడానికి ఉత్సాహం వెలిబుచ్చుతున్నాయి. ఇదిగాక ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ-తదితర బహుళరాజ్య సమితి సంస్థలుగూడా ఇందులో పాల్గొంటున్నాయి. ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్ కార్యదర్శం వహించి ఇతర దేశాలను ఒక చోటికి చేర్చి చర్చల పాలుజేయడానికి ఎంతో తోడ్పడుతున్నది.

అయితే ఈ సమితిలో రెండు ఇబ్బందులేర్పడినాయి. 1. రష్యాగాని, దాని పర్శ రాజ్యాలుగాని ఈ సమితిలో చేరలేదు. కాని ఇతరత్రా సహాయం చేస్తున్నాయి. 2. సమితిలో అమెరికా అత్యధిక పాత్ర వహిస్తున్నది. రాజకీయంగా మనకు అమెరికాకు అభిప్రాయ భేదాలేర్పడినప్పుడు ఈ సమితి చర్చలుగూడా దెబ్బతింటున్నాయి. ఈ లోపాలున్నప్పటికి సమితి ఇప్పటివరకు పెద్దమేలే చేసిందని చెప్పాలి. గత సంవత్సరం మే-జూన్ నెలలలో సమితి సమావేశం జరిగింది. అప్పుడు అర్హుల సభ్యులు పోలైనారు-అమెరికా, ఇంగ్లండ్, కెనడా, జర్మని, ఫ్రాంస్, జపాన్, ప్రపంచ బ్యాంక్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థగూడా పాల్గొన్నాయి. పీడుకాళ రెండు మూడు పశ్చిమ రాజ్యాలుగూడా పోలైనాయి. దీని పర్యవసానముగా మనకు మూడవప్లాను కాలంలో మొదటి రెండు సంవత్సరాలకుగాను కొన్నికోట్ల రూపాయలకు పైగా-రెండువేల మిలియన్ల డాలర్లు-ఋణానికోసాట్లు చేయబడినాయి. దీనిలో సగం అమెరికా ఒక్కటే ఇచ్చింది. ఈ ఇవ్వడంతో కాటు ఒక షరతుపెట్టింది: తమ సామ్యవాద సరిహద్దుగా పైకాన్ని ఇతర దేశాలు సమకూర్చాలి. అప్పుడే తన వెయ్యి మిలియన్ల డాలర్లు, లేక 500 కోట్ల రూపాయలు ఇవ్వగలదు. చర్చలపై చర్చలు జరిగి, ప్రపంచ బ్యాంక్, ఇతర సభ్యులు సహకార సమ్యాధ్యాలతో 1000 కోట్ల ఋణం ఇవ్వగలమని ఆ సమితి సంవత్సరం క్రిందట హామీ ఇచ్చింది.

ఆరువు బరువులు

1961-62 వ సంవత్సరం కాలానికి ఋణం మనం సంపాదించేస్థితి కాని 1962-63 సంవత్సరపు కొటాలకు కొంత సంక్లిష్టం ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందులు ఇలాగ కల్గుతుంటే, ఇంతలోనే రాజకీయ స్పర్ధలేర్పడినాయి. ఒక్క గోవా సంగతే చూడండి. అమెరికా ఆ విషయంలో మనకు నీతులు కొంత బోధించింది. కాశ్మీర్, నికాయాధీకరణ విషయాలలోనూ అభిప్రాయ భేదాలేర్పడినాయి. ఇటీవలే రష్యామంత్రి మనం కొండాపుర కొంటున్న ఎస్. బి- జి- పూచుకి విషయంలో రేపిన దుమారం మనకు తెల్సిందే. ఈ రాజకీయ విభేదాలు ఇండియా సహాయక సమితిని కలవర పర్చినవి. గత మే నెలలో సమితి సమావేశమైంది వాషింగ్టన్‌లో- కాని ఆశాకిరణాలతో రాజధాని ఆ సమావేశం ఈ సంవత్సరం కాలానికి ఆర్థిక సహాయంగూడా చర్చించడంగా కాలయాపన జరిగింది- అభివృద్ధిచెందుతున్న దేశాలకు పూర్తి కనికరం లోపించిన విధంగా దాని ఆశాకిరణాన్ని నిర్జీవింపచేసుకుంటూరు- పరిగ్గా అదేవిషయం ఇక్కడకూడా జరిగింది. మందర్రాంరావుగారు ఏ పార్టీకి చెందినవారు - అ లా కాదని నిరూపించేధైర్యం 'మేధావుల'కుందా? ఇదంతా వర్షింగరావుగార్ని గురించి చెప్పటానికి ఏమీలేక మందర్రాంరావు గార్ని తెగవాడటానికి జరిగిన సంకల్ప ఫలితం - వ్యక్తిగత దూషణకు పాల్పడటం ఎట్టివనో మేధావులు తెలుసుకుంటే మంచిది.

అనుభవజ్ఞులైన పెద్దలు అనుభవ శూన్యులుగా ప్రవర్తించటం, తప్పు దారుల పడవటం, కవ్వింపుచుట్టూ వచ్చినికి చేతులోనున్న పత్రికల సహకారాలు చేయటంచూస్తే ఎవరికైనా ఇందులో ఏదోవుందని తోచకమానదు. పూజ్య విద్యామంత్రిగారి పరోక్షరక్షైన శ్రీ వర్షింగరావుగారితోనం ఈ వర్గం వారిపట్లను ఒకసారి గమనిస్తే ఈ రహస్యం అందరికీ కళ్ళకు కట్టినట్టు కనబడుతుంది. సోదర ఉపాధ్యాయులు మేధావుల మాటలమనిని మోసపోకుండుగాక!

హైద్రాబాద్ ఇట్లు

ది 2-7-62 డి. సీతారామ చంద్రరావు

.....

కామన్వెల్త్ దేశాలనుండి లండన్‌కు 558 గురిరాక

లండన్, జూలై 3

శనివారం మధ్యరాత్రి నుండి కామన్వెల్తు సమావేశాలవిల్లు అమల్లోకి వచ్చినప్పటినుండి 558 మంది కామన్వెల్తుదేశాలనుండి లండన్ విమానాశ్రయంలో దిగారని తెలుస్తున్నది. మాతవల్లు ప్రకారం ఆరోగ్యపరీక్షలను చూపి ఉద్యోగంలో నున్నట్లు ఋజువుపరచనందున 14గురికి ప్రవేశానుమతి యీయలేదు. 14 గురిలో 4గురు పాకిస్తానియులు, 3 గురుభారతీయులున్నారు.

నేడే శ్రీనగర్‌కు నెహ్రూ ప్రయాణం

వారంరోజులపాటు విశ్రాంతికై

న్యూఢిల్లీ, జులై 3

ప్రధాని శ్రీ నెహ్రూ రేపు ఇచటి నుండి శ్రీనగర్‌కు బయలుదేరుతారు. ఆయన కాశ్మీర్‌లో వారం రోజులపాటు విశ్రాంతిసుకుని తిరిగివస్తారు. ఈ వారంరోజులు దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రధాని వ్యవహారాలను చూస్తారు.

8 వ మహత్తర వారం

కుటుంబములకు వినోద చిత్రం.

విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

ప్రభాత్ - హైద్రాబాద్

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 3-45, 6-15, 9-30.

పరిశాత్ టాకీస్ లో కొనుక్కుతరగతులకు అడ్వాన్సులుకింగ్.

4 వ వారం:

రామా వరంగల్ — మోహన్ నిజామాబాద్

—విజయ విడుదల.

30 వ సంయుక్త వారం

కాపా మూవీస్ వారి:

మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.

నిర్మాత:- సి. సుందరం.

దర్శకుడు:

ఆదుర్తి సుబ్బారావు.

కమల్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

జయప్రదమైన 8 వ సంయుక్త వారం!

శ్రావ్యమైన సంగీతమునిచ్చే చిత్రములు: శంకర్ జైకిషన్.

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి-ఔర్-రాస్తా

తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, పాణ్ణ, ఓంప్రకాష్.

ఐనంత్ హైద్రాబాద్ ఫోన్: 34472 ఆటలు: 3-15, 6-15, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాద్ ఫోన్: 72964 ఆటలు: 6-15, 9-30.

ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

2 వ వారం!

వినోద్ ఫిల్మిస్ పౌరాణిక చిత్రం:

నాగ్ దేవత

తారాగణం: అంజలీదేవి, మహిపాల్, శశికళ, వి. ఎమ్. వ్యాస్, నిరంజనశర్మ, లీలాచిట్నిస్.

నౌరంగ్- (పూర్తి ఏర్‌కండిషన్డు) హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—ఉషా ఫిల్మిస్ రిలీజ్.

5 వ సంయుక్త వారం!

దేవి ఫిల్మ్స్ వారి:

మురిపించే మువ్వలు

పూర్తి కెమ్నికలర్ తెలుగు చిత్రం

దీపక్ మహల్- హైద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గం:

—నవయుగ విడుదల.



సికింద్రాబాద్ కన్‌టోన్మెంట్ బోర్డు, సికింద్రాబాద్

ప్రకటన

కన్‌టోన్మెంట్ బోర్డు, సికింద్రాబాద్‌వారు కన్‌టోన్మెంట్ సికింద్రాబాద్ ప్రాంతములో మాంసమే వ్యాపారములపై పన్నులు విధించుటకు ఉద్దేశించినారు. విధించబడిన పన్నులయొక్క వివరములు ప్రజలకు తెలియజేయుటకై కన్‌టోన్మెంటు బోర్డు కార్యాలయము మరియు (1) సికెట్, (2) బోయిన్‌పల్లి, (3) తిరుమలగిరి, (4) కన్‌టోన్మెంట్ జనరల్ హాస్పిటల్ బొల్లారం, (5) జనరల్ మార్కెట్ బొల్లారం, (6) ఎడ్వర్డు రిడింగు యామ్, మెడ్ ఫోర్టులోగల కన్‌టోన్మెంట్ వైద్యశాలల నోటీసు బోర్డులపై ప్రచురించినారు.

దీనికి సంబంధించిన ఏ వ్యక్తి లేక వ్యక్తులు కాని వారి/వారల అభ్యంతరములను కాని లేక సలహాలను కాని 27-7-62 తేదీకుగాని లేక అంతకు ముందుగాగాని పంపగలరు.

అట్లు అందిన అభ్యంతరములు లేక సలహాలను కన్‌టోన్మెంట్ బోర్డు వారు పరిశీలింతురు.

సం॥ (ఎస్. ఎస్. గిల్)
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్
సికింద్రాబాద్ కన్‌టోన్మెంట్

సికింద్రాబాద్
తేది జూన్ 1962

సికింద్రాబాద్ కన్‌టోన్మెంట్ బోర్డు, సికింద్రాబాద్

ప్రకటన

యిందుమూలముగా, సికింద్రాబాద్ కన్‌టోన్మెంట్ ప్రాంతమున నివసించుజనులకు తెలియజేయునదేమనగా 1945 సం॥ కన్‌టోన్మెంట్ ఎలెక్టోరల్ రూల్సుయొక్క 8 వ సూత్రముప్రకారము, సికింద్రాబాద్ కన్‌టోన్మెంట్ బోర్డువారి నియామకుల సముదాయపు ఆరంభ జాబితా (ప్రిలిమినరి ఎలెక్టోరల్ రోల్) కన్‌టోన్మెంట్ బోర్డువారి కార్యాలయము, సికింద్రాబాదున ప్రచురింపబడినది. కన్‌టోన్మెంట్‌కు చెందిన వోట్లు యొక్క ఆరంభజాబితా పైన పేర్కొన్న కార్యాలయములో ప్రతి రోజు ఉ॥ 11-0 నుండి సా॥ 4 0 గం॥ల వరకు 21-7-62 దాకా తనిఖీ కొరకు నోటీసులోర్డులో ఉంచబడును.

సికింద్రాబాద్
తేది: 2-7-1962

సం॥ (ఎస్. ఎస్. గిల్)
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాద్ కన్‌టోన్మెంట్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

(తిరిగి కోరుచున్నది)

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో రిజిస్టరయిన కంట్రాక్టర్ల వద్దనుండియు మరియు ప్రసిద్ధమయిన ఫర్మ్సులనుండియు ఈ క్రింద వివరింపబడిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

పని పేరు	కంట్రాక్టు మొత్తం	బయానా సొమ్ము	కంట్రాక్టు విధము	పని పూర్తి చేయ వలసిన కాలము	టెండరుఫారం ఖరీదు
ఆర్.సి.సి. హ్యూమ్ పైపులు పరఫరా చేయటము, పరచటము, జాయింట్లు చేయటము, సి. ఐ. పైపులు పరచటము మరియు జాయింట్లు చేయటము సి. ఐ. స్పెషల్ మరియు స్లూస్ వాల్వులు, తయారుగాఉన్న ట్రెంచులలో పరచటము.					
1) కొత్త రెడ్‌హిల్స్‌లో లెవల్ రిజర్వాయరునుంచి కందస్వామి మార్కెటు సుల్తాన్‌బజారు వరకు.	రు. 8 57,000	రు. 8925	పిన్‌వర్కు నెం.2	10 నెలలు	రు. 20-40
2) నల్లకుంట విద్యానగరు అడిక్‌మెట్ మరియు లేబరు కాలనీ అంబర్‌పేట నీటి పరఫరా పథకములను పునరుద్ధరించుటకు.	1,50,000	8750	..	6 నెలలు	12-24

(1) టెండర్లు తి. 16.7.1962 తేదీవాడు సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.
(2) తి. 5-7-1962 నుంచి తి. 12-7-1962 వరకు టెండరు ఫారములు షెడ్యూలు రేట్లతోనవో ఆఫీసు పనిచేయు సమయములందు పైన వివరించిన వెల చెల్లించి పొందగలరు.
(3) ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండరుచేయ నర్హులు.
(4) పై పనులు యం. డి యస్. యస్. వద్దతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంటు కాండుపై సంతకము చేసిన తేదీనుండి పనిని పైన ఉదహరించిన కాలములో పూర్తి చేయవలయును.
(5) టెండరు ఫారములు పంపునపుడు బయానా సొమ్ము దాఖలుచేసిన కాలాను బతపరచి పంపవలెను.

సం॥ పి. చందర్ రావు
సూపరింటెండింగు ఇంజనీరు, హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాద్.

విడుదల అవుచున్నది
6, జులై 1962
ఉ॥ 11-45 గం॥ కు

ఒక స్త్రీ యొక్క
అసాధారణమైన త్యాగపు
అద్భుత గాథ

గురుదత్ వారి సాహస సాంఘిక చిత్రం

సాహెబ్ - బీబి - ఔర్ గులాం

దర్శకత్వం: అబ్రార్ అల్వీ | లిరిక్స్: షకీల్ | సంగీతం: హేమంత్ కుమార్

తా॥ మీనాకుమారి, గురుదత్, వహీదా రెహమాన్, రెహమాన్, ధుమల్ మరియు మినూముంతాజ్.

ఒకే పర్యాయము:

జమ్ ఖుద్ మహల్
(పూర్తిగా ఎర్‌కండిషన్డ్) హైదరాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
ఉ॥ 11-45, 3-00, 6-15, 9-30.

మినర్వా
సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
ఉ॥ 12-00, 3-15, 6-30, 9-30.

అడ్వాన్సు బుకింగ్ వేళలు:
జమ్‌ఖుద్‌లో: ప్రతిరోజు మ॥ 2-0 నుండి రాత్రి 10-0 గం॥
మినర్వాలో: ఆటల సమయములలో.

మరియు లిబర్టీ - బాంబేడ్ లక్ష్మి - గుల్బర్గా
సంగీత్ ఫిల్మ్స్ విడుదల.

పశ్చిమ ఇరియన్ వివాదంపై చర్చలు

తిరిగి వచ్చేవారం ప్రారంభం కానున్నవైనం

న్యూయార్కు, జులై 8

పశ్చిమ ఇరియన్ వివాదంపై నెదర్లాండ్సు, ఇండోనీషియామధ్యచర్చలు వచ్చేవారం ప్రారంభం కాగలవని గత రాత్రి అధికార రీత్యా తెలిసింది.

సమితిప్రధానకార్యదర్శి ఉథాంట్ ప్రతినిధి ఎల్స్‌వర్తు బంకర్ సమక్షంలో సమస్యను ఆదినుండి చర్చించుటకు తమ అంగీకారాన్ని రెండుదేశాలు బంకరుకు, యుథాంట్‌కు తెలియచేశాయట-

బహుశా శుక్రవారమే చర్చలు ప్రారంభం కావచ్చునని, తిరిగి వాషింగ్టన్‌లోనే జరుగుతాయని తెలిసింది-

నాగ్పూర్‌లోని ఏర్‌లైన్స్ కార్పొరేషన్ సిబ్బంది

తమ కోరికనెరవేర్చనందుకు నిరసనగా జీతాలు తీసుకోలేదట

నాగ్పూర్, జులై 8

తమ కోర్కెలను అధికారులు ఆమోదించనందుకు నిరసనగా నాగ్పూరులోని ఇండియన్ ఏర్‌లైన్సు కార్పొరేషన్ సిబ్బంది దాదాపు(100 గురు) జూన్ వేతనాన్ని తీసుకొనుటకు నిరాకరించారు.

ఇతరచోట రాత్రిషిఫ్టు అలవెన్సు క్రొత్తరేట్ల ప్రకారం చెల్లింపబడుచుండగా తమకు అట్టిఅలవెన్సుయీయడం లేదని సిబ్బంది ముఖ్యంగా కోరుచున్నది-



అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రైత్ ఈనెల 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని గ్రీన్‌లాండ్స్‌లో కలిసినప్పటి చిత్రం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సహాయంతో నిర్మాటుచేసిన బడిపిల్లల ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమానికి నర్సాపూర్‌లో వీరు ప్రారంభోత్సవం చేశారు.

ఒకకోటితో శారదానదిపై కడకొండప్రాజెక్టు నిర్మాణం

వచ్చే రెండేండ్లలో చేపట్టుఅవకాశం లేదని సీటిపారుదల మంత్రి వెల్లడి

హైదరాబాదు, జులై 8

విశాఖపట్టణంజిల్లా దేవరపల్లి సమీపాన శారదానదిపై రిజర్వాయర్‌ను కట్టుటకు ప్రభుత్వం సంకల్పించిందని నేడు శాసనసభలో సీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

రు. ఒకకోటి వ్యయంకాగల యీ రిజర్వాయరువల్ల ప్రస్తుతమున్న 18,800 యెకరాల ఆయకట్టుకు నీరు పుష్కలంగా లభించుటేగాక కోడవరం, కృష్ణగిరి తాలూకాల్లో అదనముగా 7800 యెకరాల భూమి సాగులోకి వస్తుందని మంత్రి చెప్పారు.

రాయివాడా ప్రాజెక్టు అనునీ శారదా రిజర్వాయరు వచ్చే రెండేండ్లలో చేపట్టబడు అవకాశం లేదనిగూడా ఆయనతెలిపాడు.

శారదానదిపై కడకొండ ప్రాజెక్టు అను మరొక ప్రాజెక్టుగూర్చి ప్రభుత్వం పరిశీలించిందని, కాపిస్థలం మిక్కిలి యిబ్బందికరమైనచోట యుందనీ మరోప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

గుంటూరు జిల్లాలోని దగ్గుపాడు ప్రాజెక్టుగూర్చి ప్రభుత్వం పరిశీలించిందని, కాపిస్థలం మిక్కిలి యిబ్బందికరమైనచోట యుందనీ మరోప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

గుంటూరు జిల్లాలోని దగ్గుపాడు ప్రాజెక్టుగూర్చి ప్రభుత్వం పరిశీలించిందని, రు 240 లక్షల ఖర్చుతోగల యీ ప్రాజెక్టువల్ల 78600 యెకరాల భూమికి నీరులభిస్తుందని, ప్రాజెక్టు మూడవదశాబ్దిలో చేర్చనదిందని చీఫ్ ఇంజనీరు అంచనాల నందజేస్తూనే పని ప్రారంభమౌతుందని శ్రీసుబ్బారెడ్డి అన్నారు.

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా వేటపాలెంద్రగ్గర రొంపేరు కాలువ తలవులు మూయుటవల్ల ప్రతిసంవత్సరం వరదల కాలంలో 10 వేలయెకరాల తరిభూమి నష్టపడుచున్నదను వాదనను మంత్రి ఖండించారు.

డా॥ బి.సి. రాయ్, శ్రీ టాండన్‌ల మృతికి సంతాప ప్రకటనలు

శ్రీ రామానందతీర్థ ప్రభృతులచే

హైదరాబాదు, జులై 8

హైదరాబాదు ఖాదీ సమితి కార్యకర్తలు సమితి కేంద్ర కార్యాలయంలో నిన్న సమావేశమై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ పురుషోత్తందాస్ టాండన్ మృతులకు సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానాలు చేశారు.

పూర్వ హైదరాబాదు సంస్థాన కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ రామానందతీర్థ శ్రీయుతులు బి.సి. రాయ్ పురుషోత్తందాస్ టాండన్‌ల సేవాసిరతిని ప్రస్తుతిస్తూవారు భయంకర మృతికి గాఢ సంతాపాన్ని తెలుపుతూ సానుభూతిని వెల్లడించారు. శ్రీయుతులు రోషన్ అలీఖాన్, కృష్ణస్వామి ముదిరాజ్ (మాజీ మేయర్) కూడ సంతాప ప్రకటనలు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ డిస్టిలరీస్ సిబ్బంది సంఘ సభ్యులు నిన్న సమావేశమయి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయ్ మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేశారు.

సంతాప సభ

హైదరాబాద్, జులై 8

ఆంధ్రప్రదేశ్ వాయిస్రాయ్ సంఘపక్షమున నిన్న హైదరాబాద్‌లో సంతాప సభ జరుపబడెను.

సభకు శ్రీ పి. రామయ్య ప్రధాన కార్యదర్శి అధ్యక్షతవహించారు. దేశ నాయకులలో ప్రముఖులైన బి. సి. రాయ్ (బెంగాల్ ముఖ్యమంత్రి) రాజర్షి పురుషోత్తమదాస్ టాండన్ గారల మృతికి సంతాపమును తెలిపుతూ సభవారు రెండు నిముషములు మౌనముగా తమ సానుభూతిని ప్రకటించిరి.

ఈ తీర్తి శేషులిద్దరి ఆశయములను ఈడేర్చుటయే వారి యాత్మశాంతికి దోహదమివ్వగలదని అధ్యక్షులు తమ ప్రసంగములో వక్కాణించారు. సంతాప తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

అస్తమించిన ఇరువురు నాయకుల కుటుంబములకు సంఘ పక్షమునసానుభూతి వెల్లడింపబడినది.

సమాజాభివృద్ధి జాతీయసంస్థ

డాక్టరు బి.సి. రాయ్‌కుతోర్పు

న్యూఢిల్లీ, జులై 8

సమాజాభివృద్ధి పంచాయతీ రాజ్యరంగాలలో పరిశోధనలుజరిపే జాతీయ సంస్థ న్యూఢిల్లీలో నిన్న ఉదయము తొలిపారిగా సమావేశమై డాక్టర్ బి. సి. రాయ్ మరణానికి సానుభావ సూచకంగా ఆసమావేశాన్ని వాయిదా వేసుకుంది.

సమావేశము వాయిదా పడడానికి ముందు కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్యము, సహకారశాఖ మంత్రి, శ్రీ ఎస్. కె. దే టూకీగా ప్రసంగిస్తూ, డా॥ రాయ్ భారతావని మణిపూసలతో ఒకరని శ్లాఘించారు. సభ్యులు రెండు నిముషాలపాటు మౌనము పాటించి డా॥ రాయ్ కి భక్త్యంజలి ఘటించారు.

కాంగ్రెస్ వృద్ధులమృతికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీసంతాపం

న్యూఢిల్లీ, జులై 8

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రత్యేక సమావేశంలో డా॥ బి.సి. రాయ్, పురుషోత్తమదాస్ టాండన్ మృతికి సంతాపం తెలియజేయబడింది.

ఇరువురు నాయకుల మృతి పట్ల సానుభూతి తెలుపుతు రెండు సంతాప తీర్మానాలు ఆమోదించిన తర్వాత సభ్యులు ఒకనిమిషం పాటు మౌనంగా నిలచి శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఉపన్యసిస్తూ యిరువురు మహా నాయకులు ఒకేరోజు మనలను విడచి పోవుటచాలా విచారకరమని అన్నారు. టాండన్‌జీ యెనోర్నెంజల నుండి పంచమెక్కి వ్యాధితో మిక్కిలి బాధపడుచున్నందున మృత్యువు బాధను తప్పించిందనుకోవచ్చు. కాని డా॥ రాయ్ మృతి అనతోసరిగా సంభవించింది. 80వ పడిలో గూడ యువకులవంటి ఉత్సాహంతో పని చేయు డా॥ రాయ్‌లాంటివారు చాల తక్కువ మంది యున్నారని ప్రధాని అన్నారు.

ఖిలాయిలో ఉత్పత్తి

ఖిలాయి, జులై 8

ఖిలాయ్‌లోని ప్లాన్టు కొలుములు 1962 జులై 1వ తేదీన 8,706 మెట్రిక్ టన్నుల దుక్క ఇనుము ఉత్పత్తి చేశాయి.

ఈయేడాది మే 1వ తేదీ వాటి రికార్డు ఉత్పత్తి 8,664 మెట్రిక్ టన్నులకన్న ఇది హెచ్చు.

ఖిలాయ్ ఉక్కు యంత్రాగారములోని మూడు ప్లాన్టు కూటములూ పని చేస్తున్నాయి. వాటి మొత్తము ఉత్పత్తి శక్తి రోజుకు దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు.

భారతదేశానికి ఏడ్ ఇండియా క్లబ్ సహాయం

అమెరికా ఒత్తిడివల్ల ఆపివేయాలను నిర్ణయం జరిగిందనుట అబద్ధం: మొరార్జీ

లండన్, జులై 8

అమెరికా ఒత్తిడివల్ల ఏడ్ ఇండియా క్లబ్ భారతదేశానికి సహాయాన్ని యీయగూడదను నిర్ణయానికొచ్చిందనుటలో యేమాత్రం సత్యంలేదని భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ యిచట అన్నారు.

ప్రపంచబ్యాంకు సలహాపై భారతదేశానికి ఎంత సహాయమందజేయుటలో క్లబ్ సభ్యదేశాలు అవకాశంగా పరిశీలన జరుపుటకు ఏడ్ ఇండియా క్లబ్ నిర్ణయాలు వాయిదా వేయబడినవని ఆయన తెప్పారు-

"మాకు విదేశీ సహాయం లభించినా, లభించకున్నా ప్రణాళికా కార్యక్రమం ఆగదు- విదేశీ ప్రభుత్వాలతో ఒడంబడికలు కుదుర్చుకుని మా ప్రణాళికలు తయారు చేయలేదు-మా ప్రజలే తమ అవసరాలను పూర్తిచేసుకుంటారు- పార్లమెంటులో ప్రణాళికా కార్యక్రమాలాగవని యెన్నో పర్యాయాలు హామీ యిచ్చాం- అట్టి హామీలు నెరవేరగలవు" అని దేశాయి తెలిపారు-

మొరార్జీ నిన్న బ్రిటన్ వాణిజ్య బోర్డు అధ్యక్షునితో కలిసిన తర్వాత విలేఖరులతో మాట్లాడుచూ బ్రిటన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరిన భారతదేశంతోసహా ఆసియా దేశాలకు పోటీకార్యాలు కల్పించకూడదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం పట్టుబట్టిందనుటను ఖండించారు-

ఉమ్మడి మార్కెట్ దేశాలు, దాని లో బ్రిటన్ చేరుటవల్ల నష్టపడుదేశాల మధ్య సర్దుబడింపులు పూర్తియగువరకు అంతిమ నిర్ణయాలేవీ జరుగగూడదని దేశాయి అభిప్రాయపడ్డారు-

ఇండియా, పాకిస్తాన్, హాంగ్ కాంగ్ నుండి మిల్లు వస్త్రాల దిగుమతిని ఆపివేయాలని ఇ-ఇ-సి; బ్రిటన్ ఒడంబడిక కుదుర్చుకున్నాయని ప్రచురితమైన ఒక వార్తను మొరార్జీ దృష్టికి తేగా ఆ విషయం తెలియదని, ఒడంబడికకు దిరివచో దురదృష్టకరమేనని అన్నారు-

ఇంతవరకు యిచట జరిపినచర్చలు నిరాశపూరితము లేక ఆశాజనకము కావని దేశాయి అన్నారు- ఈమాసం యూరోపు దేశాల ప్రభుత్వాలతో చర్చలుజరుపుతానని ఆయనతెలిపారు.

పూనా-షోలాపూర్, ధోండ్-మన్మాడ్ రైలు మార్గాలు

విద్యుదీకరణ మొనర్చాలని అభ్యర్థన

షోలాపూర్, జులై 8

షోలాపూర్-హైదరాబాద్-హుబ్లీ ప్రాంతీయ ప్రయాణీకులసంఘం నిన్న యిచట సమావేశమై ఒక తీర్మానం ద్వారా పూనా-షోలాపూర్ ధోండ్-మన్మాడ్ రైల్వేమార్గాలను విద్యుదీకరణ మొనర్చాలని రైల్వే మంత్రిని కోరారు.

ఈ ప్రాంతంలో పారిశ్రామిక ప్రాముఖ్యము హెచ్చిందను, ప్రయాణీకుల సంఖ్యగూడ వానాటికి పెరుగుతున్నదని, విద్యుదీకరణ మొనర్చుటకు కోయనా ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి లభిస్తుందని తీర్మానంలో పేర్కొనైనది.

షోలాపూర్ - పూనామధ్య ప్రతిరోజు అదనముగా మరొక రైలును నడపాలనిగూడ తీర్మానించనైనది.

ట్రూప్ బజార్ మహాంకాళిపూజా కమిటీ కార్యవర్గం

హైదరాబాద్, జులై 8

ట్రూప్ బజార్‌లోని మహాంకాళి పూజా కమిటీ సభ్యులు గత నెల 29 న సమావేశమై కమిటీ అధ్యక్షుడ పదవికి శ్రీ తుల్జాప్రసాద్ జైస్వాల్‌నుఎన్నుకొన్నారు. ఈక్రింది వారు కార్యవర్గానికి యెన్నికైనారు:

ఉపాధ్యక్షులు- శ్రీ యుతులు సుల్తాన్ సలీం, ఇందర్ కరణ్ జైస్వాల్ వెంకటేశం, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు జానకీప్రసాద్, బాబూలాల్ శివసింగ్, జోగిలాల్, కోశాధికారి శ్రీ వెంటయ్య మరో 11 మంది సభ్యులు కలరు.

యుతులు ఎం. నరసింహారావు, అక్బర్ అలీఖాన్ యం.ఏ. శ్రీనివాస్ లాహోటి ఈనెల 4 న విమానంలో ఢిల్లీమీదుగా బెల్‌గ్రేడ్‌కు వెళ్ళుతున్నారు. అఖిలభారత యూత్ కాంగ్రెస్ కమిటీ వీరికి యీ అవకాశం కల్పించింది.

శ్రీనరసింహారావు బెల్‌గ్రేడ్‌నుంచి స్వదేశానికితిరిగివస్తూ పశ్చిమయూరప్ మధ్యప్రాచ్య దేశాలందు పర్యటించి ఆగస్టు మూడవ వారంలో యిక్కడికి చేరుకొంటారు. (ఎ-ఎన్-ఎన్-)

వ్యక్తి హృదయ పరివర్తనకొరకు సత్యాగ్రహం

భువనగిరిలో ఒక కుటుంబంచే

భువనగిరి, జులై 8

భువనగిరికి చెందిన 20 మందివయ్యలు గల ఒక కుటుంబము మహాంకాళి వీధిలోని శ్రీశైలాన శరభయ్య ఇంటిముందు ఆమెనకు హృదయపరివర్తన కలిగించుటకై నిన్న ఉదయమునుండి సత్యాగ్రహం ప్రారంభించినట్లు తెస్తున్నది.

శ్రీ శరభయ్యగారి అనుచరులు యీ కుటుంబ సభ్యులను నిరాశ్రయులను చేశారని దానికి యెలాంటి పోర్టు చర్యలను తీసుకోకుండా యీ సత్యాగ్రహం చేయుటకు పూనుకోవటము జరిగిందని ఈ కార్యక్రమానికి ప్రాసనక సర్వోదయ కార్యకర్తల సహకారమున్నదని చెప్పబడుచున్నది. (ఆ.వి)

లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వం యేర్పాటు

లావోస్ చర్చల సమాప్తికి కారణమైందని సోవియట్ సహ అధ్యక్షుని వెల్లడి

జెనీవా, జులై 8

లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వ మేర్పడినందున 14 మాసాలనుండి సాగిన చర్చలసమాప్తికి కారణమైందని 14 రాజ్యాల లావోస్ సమావేశంలో సోవియట్ సహాధ్యక్షుడు తెలియజేశాడు.

మిశ్రమ ప్రభుత్వం యేర్పడుటవల్ల యింతవరకు కుదిరిన ఒడంబడికలన్నీ గుర్తింపబడగలవని, అందువల్ల లావోస్ స్వతంత్ర, తటస్థదేశముగా అభివృద్ధి చెందగలదని ఆయన చెప్పాడు.

ఏ మాసాల అనంతరం 14 దేశాల సమావేశం నిన్న యిచట తిరిగి సమావేశమైంది.

సొమ్ము చెల్లించి పట్టు కొనుగోలు

జాతీయ గిడ్డంగి మండలి సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, జులై 8

మార్కెటింగు సహకార సంఘాలు పూర్తి సొమ్ము చెల్లించి వ్యవసాయోత్పత్తులను కొనుగోలు చేసే విషయాన్ని జాతీయ సహకారాభివృద్ధి, గిడ్డంగి మండలి కార్యనిర్వాహకవర్గము పరిశీలిస్తుంది- కేంద్ర సమావేశము యీనెల 16వ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుంది.

ఈ విషయమై సమగ్రపరిశీలన జరపాలని నిరుడు అక్టోబరులో జరిగిన రాష్ట్ర సహకార శాఖా మంత్రుల సమావేశము సిఫార్సు చేసింది. ఆ సిఫార్సు ప్రకారము కేంద్ర సహకారాభివృద్ధి సంస్థాయతీరాజ్యం, సహకార మంత్రిత్వ శాఖతో సహకార శాఖ యీ విషయాన్ని సవిస్తరముగా పరిశీలించింది- ఆశాఖ అభిప్రాయాలు కార్యనిర్వాహక వర్గానికి అందజేయబడతాయి-

కాను పంపించిన పంటను మార్కెటింగు సహకార సంఘాలకు అందజేసేందుకు రైతుకు తగినంత ప్రోత్సాహము వుండాలని సహకార రంగంలో పరపతి అనే విషయమై పరిశీలన జరిపిన మహిళా సంఘము కూడా సూచించింది.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా శ్రీ యెజాజ్ అహ్మద్ రిజిస్టర్డ్ అమీన్ కరోడ్‌గిరిగారు ఇంటి నెం॥ 5-8-659 కూచ అబ్దుల్ ఖయ్యూమ్‌లోనిది మాకు అనగా మా క్లయింటుయగు శ్రీ వాగ భూషణరావుగారికి అమ్ముటకు బయానా తీసుకున్నారు. యెవరికైనను ఆ స్థలము వున్నయెడల నేటి నుండి ఒక వారము రోజులోగా మా ఆఫీసుకు తెలియపరచవలెను. పై మద్దతు దాటిన తరువాత యెట్టి క్లెయిములును అంగీకరింపబడవు. ఇట్లు కైదాము రిజిస్టరు చేయించుకొనబడును.

ఇట్లు
గోవిందరావు
అడ్వొకేట్, బి. ఎ; ఎల్ ఎల్. బి.
ఇడెన్ గార్డెన్
హైదరాబాద్ (ఆం-ప్ర)

తల్లి

మాతృప్రేమ, వాత్సల్యం, త్యాగాలను గురించి అనేక వేల పద్యాలు అనేక లక్షల మంది అనేక విధాలుగా వర్ణించారు. అయినా- తల్లిని గురించి ఎప్పటికప్పుడు కీర్తించవలసిన అంశాలు అనేకం వుంటూనే వుంటాయి. ఇది అనంతమైన విషయం. తన కొడుకుల సద్గతిని సమానముగా ప్రేమించిన తల్లి- వారిద్దరూ వేరుపడరాదని ఆశిస్తుంది. ఆ కారణంగానే ఆమె పెద్ద కొడుకు బలిమైపోతే ఆ మాతృ హృదయం ఎంత దుఃఖిస్తుందో మీరూహించగలరు. అలాంటి గొప్ప తల్లి పాత్రను ఒక సామాన్య నటి- గొప్ప నటి నటులుకూడా అసూయపడగలంత సామర్థ్యంతో నటించిన చిత్రం- నవశక్తి ఫిల్మ్స్ వారి "కలిమి లేములు"

సాగర్, అజంతా— రోజూ 3 ఆటలు:

ప్యాలెస్‌లో 6-7-62 ఉ॥ 11-45 గం.కు గొప్ప విడుదల

వర్తిత్రీ, పురుషుల వివాహములలో జరుగు వినోదకరమైన సంఘటనలు

ఎమ్. ఎమ్. పిక్చర్స్

అప్పగింతలు

(తెలుగు)

తా: జమున, జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, రాజసులోచన.

దర్శకత్వం: మధుసూదన్ రావు.

ప్యాలెస్ - హైదరాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
11-45, 3-00, 6-15, 9-30 గం॥

ప్యారడైజ్ - సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు:
3-30, 6-00, 9-30 గం॥

—ఈ స్టిండియా విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publaciton Ltd Golkonda Printing Press Hyderabad (A.P.)